## తెలుగువారికి గర్వకారణమైన చారిత్రక గాథ!

(తాళికోట యుద్ధానంతరం చంద్రగిరిలో వెలిసిన విజయనగర సామ్రాజ్యం 1675లో అంతమైనది. తదుపరి పది సంవత్సరాలకే గోలకొండ సామ్రాజ్యం కూలిపోయింది. దక్కను అంతా దారి దోపిడీగాళ్ళ ఆలవాలమైంది. అరాచక భూమిగా తయారయిన దక్కను భూభాగాన్ని ఔరంగజేబు అదుపు చేయలేక "ఫౌజుదారు"లను ఏర్పాటుచేసి, దేశముఖులను, దేశపాండేలను నియమించాడు. వీరికి శిస్తు వసూళ్ళలో సర్వాధికారాలు ఇవ్వబడ్డాయి. ఈ విధంగా సామాన్య ప్రజల కడగండ్లు మరింత ఎక్కువయ్యాయి. మహమ్మదీయ సేనలతోపాటు ఫ్రెంచి, బ్రిటీషు సేనలు ఆంధ్రదేశంలో నలుమూలలు వ్యాపించాయి. కొన్ని వందల సంవత్సరాలనుంచీ అవిచ్ఛిన్నంగా వస్తున్న సుభిక్షమైన గ్రామీణ వ్యవస్థ రూపు రేఖలు లేకుండా అంతరించిపోయింది. బలవంతుడిదే రాజ్యం. ధర్మ పథం అంతరించి అవినీతి, అన్యాయం అవిచ్ఛిన్నంగా కొనసాగించిన రోజులవి. గృహ పరిశ్రమలు, చేతి పరిశ్రమలు మూలపడ్డాయి. సాంఘిక క్షేమం నశించింది. తిండికి, గుడ్డకు కరువు వచ్చింది. బ్రతుకు తెరువుకోసం ఒక గ్రామంనుంచి మరో గ్రామానికి, ఒక మండలంనుంచి మరో మండలానికి, ఒక దేశంనుంచి మరో దేశానికి వలస వెళ్ళటం పరిపాటి అయింది నిస్సహాయ స్థితిలో పడిన ప్రజలు ఆత్మతృప్తి కొరకు దైవపరాయణత్వమునకు లోనయ్యారు. "వీరభోగ వసంత రాయలు అనే పురుషుడు ఉద్భవించి దేశాన్ని వుద్ధరించుతాడని ప్రజలలో తరుణోపాయం లేని ఒక వాదం బయలుదేరింది. చంద్రగిరిని 1614లో పరిపాలించిన వీర వెంకటపతి రాయలు ఈ కొత్త పేరుతో పుడుతాడని ప్రజలు నమ్మసాగిరి.

అటువంటి పరిస్థితుల్లో 1724లో నిజాం, హైదరాబాద్‌లో స్వతంత్రాన్ని ప్రకటించుకున్నాడు. పాలనా సౌకర్యార్థమై గోలకొండ రాజ్యాన్ని అనేక సర్కారులుగా విభజించి పాలించటం మొదలుపెట్టాడు. తర్వాత కొద్ది కాలానికే అనగా 1759 నాటికల్లా ఇంగ్లీషువారి ప్రాబల్యం పెరిగింది. జమీందారులు బలపడి మొదట మహమ్మదీయులకు, తర్వాత ఇంగ్లీషువారికి గులాములై ప్రజలను విపరీతమైన కష్టనష్టాలపాలు చేశారు. వీరి పరిపాలనలో కరువులు, కాటకాలు, దారి దోపిడీలతోబాటు పిండారీ, మరాఠీ మూకలు గ్రామాలమీదపడి దోచుకోవటం నిత్యకృత్యమయ్యింది. అటువంటిరోజుల్లో ఒకనాడు..........)

# పరసావానికుంట

### నర్రి బాబూరావు

సాయం సమయం. పశ్చిమాన తాటి తోపుల్లో కృంగిపోతున్న సూర్యబింబంతో ఆకాశం ఎర్రబారి వుంది.

పశువులు కొట్టాలకు-పక్షులు గూళ్ళకు చేరేవేళ. ఆ సమయాన ఎర్రటి దుమ్ము రేపుకుంటూవచ్చి ఆగిన గుర్రాన్ని చూచి, అక్కడే మొండిగోడల మీద ఆడుకుంటున్న పిల్లలు గుర్రంమీదనుంచి దిగుతున్న ఆ వ్యక్తిని చూచి, చెంగున గోడదూకి దగ్గర్లో వున్న కొట్టాలలోకి పరుగెత్తారు.

తలపాగా, కాళ్ళకు చుట్టుకునివున్న ధోతీకట్టు, ఆజానుబాహువు, స్ఫురద్రూపి అయిన ఆ వ్యక్తి ఇనుప హస్తంలాంటి చేతితో గుర్రపు కళ్ళెం తాళ్ళను పట్టుకుని నడిపించుకుంటూ, పశువుల కొట్టం దగ్గరకు వచ్చేలోపుల—ఎదురుగా వురుకులు, పరుగుల్తో ఆయాసపడుతూ వస్తున్న ముసలి

వ్యక్తి దూరాన్నించే, 'దండాలండీ దొరా!' అంటూ, చేతులు జోడించుకుంటూ వచ్చి, గుర్రం కళ్ళెం తాళ్ళు అందుకుని కొట్టంలోనికి తీసుకుపోయాడు.

అతను కొట్టం పక్కనేవున్న మిద్దెముందుకు వచ్చి అక్కడ వాల్చిన మంచంమీద కూర్చుని, తలపాగా వూడదీసి, ప్రయాణపు బడలికతో వళ్ళువిరుచుకుంటూ, "కోటప్పా!" అని కేక వేశాడు. కొట్టంలో గుర్రానికి దాణా వడవేసి ఆత్రంగా పరిగెత్తుకుంటూ వచ్చాడు కోటప్ప.

"పరిస్థితులు ఎట్లా వున్నాయి. ఇక్కడ!" అతని దృష్టి కొట్టాల్లో వున్న పశువుల మీద నిల్చింది.

"చిత్తం దొరా!" ముసలి కోటప్ప ముడుతల ముఖంలో ఏదో ఆందోళన వ్యక్తమౌతున్నది. "రాయుడు దొరా, ఆ దోపిడీ గుంపు వచ్చింది. మన మందకేమీ ఆపద జరగలేదు కాని...." కోటప్ప దగ్గు పొరతో సతమతమయ్యాడు. దొర పుగాకు చుట్టుకుంటున్న రాయుడు తలెత్తి కోటప్ప వంక ప్రశ్నార్థకంగా చూశాడు. అతని భ్రుకుటి ముడిపడి వుంది.

"వెంకటాపురం రెండోసారి సామీ! ఇళ్ళకు, గడ్డాములకు నిప్పు పెట్టారు."


"ఎవరూ వాళ్ళని ఎదుర్కోలేదా?" రాయుడు ప్రశ్నించాడు.

"ఢీకొన్నారు సామీ! దొమ్మీలో నాలుగయిదు ప్రాణాలు పోయాయి. రాములోరి గుడిముందే జరిగింది. ఆడోళ్ళు ఎదురు పిచికార్లతో కారపునీళ్ళు కొట్టారు మంచి ధైర్యంగా. పోతా - పోతా ఎర్రగా మండే దీటీలాంటియి ఇళ్ళ మీద వేశారు."

కోటప్ప రాయుడికి ఎదురుగా నేల మీద కూర్చున్నాడు. "ఈ యిపరీతాలు తాత గారి అయాంలో ఎరగం సామీ!" అంటూ ఇంకా దొమ్మీలో జరిగిన వన్నీ ఏకరువు పెట్టాడు. తర్వాత మెట్టపొలంలో జొన్న పంట గురించి, సజ్జపంట గురించి, ఏ ఆవు సూడిదయిందో, ఏ గేదె సూడిదవుతుందో, ఇంకా ఎన్నో విషయాలు చెప్పుకుపోతున్నాడు. "ఊఁ" కొడ్తూనే మంచం మీదకు వత్తిగిలి ఆ వెన్నెల వెలుగులో చుట్ట కాల్చుకుంటూ, మారాని ఆకాశంలో మిణుకు, మిణుకు మంటూన్న నక్షత్రాలని చూస్తూ ఆలోచిస్తున్న రాయుడ్ని చూచి, "మళ్ళీ వస్తాను, దొరా!" అంటూ కోటప్ప ఇంటి వెనుక వేపు వెళ్ళాడు. అక్కడ అతని విధవ కూతురు, కోడలు, మనుమరాళ్ళు చాల మంది వున్నారు. వారందరూ దొరగారికి భోజనాది సదుపాయాలు సమకూర్చటంలో నిమగ్నులై ఉన్నారు. వాళ్ళందరూ రాయుడు మెట్టపొలంలో పనిపాటలు చేస్తూ, ఆలమందలు చూస్తూ వుంటారు.

దేవినేని వసంతరాయుడు ప్రసిద్ధులైన పూర్వీకుల్లో పేరు గాంచినది దేవేరి నాయనింగారు. ఆయన కాకతి ప్రతాపరుద్రుని వద్ద సేనానాయకునిగా కీర్తి, ప్రతిష్ఠలు గాంచినారు. ఆయన తర్వాత, ఆయన వంశంవారు విజయనగరపు చక్రవర్తుల వద్ద నమ్మిన దండనాధులుగా పనిచేసి, మండలాధీశులుగా స్థిరపడినారు. తర్వాత ఏర్పడిన కల్లోల పరిస్థితులకు కొండ కోటల నుంచి దిగివచ్చి, సుఖజీవనముకై డెల్టా ప్రాంతానికి వలస వచ్చి నూజివీటి సంస్థానంలో స్థిరపడిపోయారు. వసంత రాయుడు తాతగారి హయాంలో వెంకటాపురం నుంచి ఇంకా తూర్పుకుపోయి, కొల్లేటి ప్రాంతంలో శివారు వూళ్ళలో భూములు సంపాదించి, పరగణా పెత్తందారు పదవి కుదుర్చుకుని స్థిరపడిపోయాడు.

కాని, తరాలు గడిచినా వెంకటాపురంలో మెరకభూములు, మామిడితోటలు వాళ్ళ ఆధీనంలోనే వున్నాయి. పూర్వీకులు ఉన్నప్పుడు వెంకటాపురంలోనే కోటలాంటి ఇల్లుండేది. ఇప్పుడది పాటదిబ్బ. వూరికి ప్రక్కగా ఉన్నతోటలోనే పశువులకొట్టం. ప్రక్కనే మెరక పొలం. ప్రతి యేడూ వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పశువుల మందను కొల్లేరు ప్రాంతం నుంచి నూజివీడు పరగణాకు తోలుకెళ్తారు. కొల్లేరు ప్రాంతమంతా వానాకాలంలో పశువుల మంద తిరగవీలులేని నల్లరేగడి బురద వందల మీదున్న పశుసంపద మెట్ట ప్రాంతంలో కొండ చరియల్లోనో దగ్గర్లో వున్న అడవిలోనో మేస్తూ సుఖంగా వుంటాయి. గోగణం అభివృద్ధి చెందటానికి కూడా అనుకూలంగా వుంటుంది. ఆ పశు సంతతికి ఆలనా పాలనా చూసేది కోటప్ప కుటుంబం. కోటప్ప రాయుడు తాతగారి కాలంనుంచీ నమ్మకమైన పశువుల కాపరి. అతని చేతిమీదనే పశుసంతతి విపరీతంగా అభివృద్ధి చెందింది. వాటిమీద ఆదాయంకూడా బాగానే వస్తుంది. రాయుడు



చిన్నతనంలో కోటప్ప భుజాల మీద ఎక్కి ఆడుకునేవాడు. కోటప్ప ఒప్పులు పట్టుకుని పాదాలతో గుర్రాన్ని తటినట్టు తట్టేవాడు. అంత కోటప్ప గుర్రంలాగ పరుగు తీసేవాడు. ఆవిధంగా రాయుడు బాల్యం కోటప్ప భుజాల మీదనే గడిచింది.

వసంతరాయుడు తల్లిదండ్రుల బాల్యంలోనే పోవటంచేత, తాతగారి వద్ద గారాబంగా పెరిగాడు. పరగణా పెత్తందారీతనానికి తన తర్వాత తన మనవడే వారసుడు గనుక, బాల్యం నుంచీ జమీందారుగానే పెంచాడు. జమీందారుల కుటుంబాల్లో ఆనవాయితీగావచ్చే వివిధ విద్యల్లో ప్రవేశముండేటట్లు ఏర్పాటుచేశారు. కత్తిసాము, గరిడీ విద్యలందు నేర్పరితనము, గుర్రపు స్వారీలు. వూరి ప్రక్కనే పారుతుండే బుడమేట్లో యీతలో ప్రావీణ్యం, ఇంకా మల్లయుద్ధాల్లో పట్టుమెలుకువలు నేర్పించారు. మనమడు తన తర్వాత తమవంశం పేరు నిలబెట్టటమే కాకుండా, తరతరాల నుంచీ పడున్న ప్రజల కష్టాన్ని తుడిచివేయగల సమర్థుడనే నమ్మేవారు. వీరభోగ వసంత రాయలే తన వంశంలో వుద్భవించాడనే అనుకునేవారు. మనవని పేరు వసంత రాయుడని పెటారు. విచ్చుకత్తుల్లాంటి మీసాల్లోంచి తృప్తిగా నవ్వుకునేవారు. ఆయన జీవిత కాలంలో ఎన్నో కరువులు, కాటకాలు చూశారు. గ్రామాల్లో దారిద్ర్య దేవత విలయతాండవం చేయటం చూశారు. ఎప్పుడూ రెండు గట్లని ఒరుసుకుని పారుతూ, వూళ్ళ మీద పడి పరవళ్ళు తొక్కుతూ, దారిద్ర్యం సృష్టించే బుడమేరు వర్షాకాలంలో ఎండిపోయి బారెడు లోతు నెరకొట్టడం చూశారు. ప్రాసాదం ప్రాంతాల్లో దారిద్ర్య దేవత కనపడదేమోనని, పల్లకీలో పరగణా ప్రాంతం అంతటా స్వయంగా తిరిగి ఆకళింపు చేసుకునేవారు. ఒకసారి జమీందారులతోబాటు హైదరాబాదు పట్టణానికి వెళ్ళి ప్రజల కష్ట నష్టాలు నవాబుతో ఏకరువు పెట్టి బాకీలు రద్దు పరిపించారు.


కృష్ణా పశ్చిమ మండలాధీశుని కుమార్తె లలితాదేవితో వసంత రాయుడు వివాహం వైభవంగా జరిపించిన తర్వాత తాతగారు ఎంతోకాలం బ్రతకలేదు. వంశ వారసుణ్ణి ఎత్తుకోకుండానే పరమపదించారు. పెద్ద ఆసరా, అండ కూలిపోయిన వసంత రాయుడుకే ఎదురు చూడని మరో విపత్తు ఆకస్మికంగా సంభవించింది. మగబిడ్డనుకన్న లలితాదేవి వారం రోజులు తిరక్కుండానే చనిపోయింది. ప్రాసాదంలో వెలిగే దీపం ఆరిపోయింది. పుణ్యమూర్తి, అన్నపూర్ణగా పేరు గాంచిన లలితాదేవి మరణం వసంత రాయుడుకేగాక, ప్రాసాదంలో సేవకుల దగ్గరనుంచి, బంధువర్గం వరకూ తీరని శోకం కలిగించింది.

వసంతరాయుడు ద్వితీయ వివాహానికి విధవ మేనత్త నిరంతరం పోరుపెట్టినా, వినిపించుకోక, అన్ని వేదనలనూ గుండెల్లో దాచుకుని ఒక పుష్కరంపాటు కాలం గడిపాడు. ఇంతలో అనుకోని విధంగా రమాయమ్మ అతని జీవితంలో తటస్థపడింది. రమాయమ్మ వితంతువు. వెంకటాపురంలో అతని పశువులకొట్టాల



దగ్గరర్లోవున్న గ్రామాధికారి ఇంటి పెద్ద కోడలు. గ్రామాధికారి చనిపోయినతర్వాత ఇంటి వ్యవహారాలు రెండోకొడుకు అజమాయిషీ క్రిందకు వచ్చాయి. అప్పటి నుంచి రమాయమ్మ కష్టాలు ప్రారంభమయినాయి. మరుదుల, తోడికోడళ్ళ అనాదరణతో. ఆమె. కృంగి కృశించిపోయింది. కన్నవారింటి తరుపున వారు కూడా లేనివారవటంతో ఆమె పరిస్థితులు మరింత దారుణంగా పరిణమించాయి. ఒక రోజు ఆమె తలపెట్టిన ఆత్మహత్యా ప్రయత్నాన్ని కోటప్ప ఆపగల్గాడు. మునిమాపువేళ నూతిలో దూకబోయిన ఆమెను దైవవశాత్తు, అటుగా పోతున్న కోటప్ప పరుగెత్తి పట్టుకున్నాడు. ఆమె కన్నీటిగాథ విని నిలువునా నీరయిపోయాడు. తమతో





పాటు వుండిపోమ్మని వేడుకున్నాడు. అప్పటినుంచి ఏదో మొండి ధైర్యంతో బ్రతుకుతూ కాలం గడుపుతున్నది. ఆమె తరచుగా వస్తూ, పోతూ వుండడంవల్ల, కోటప్ప కుటుంబ సభ్యులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. కోటప్ప ద్వారా ఆమె కన్నీటి కథ విన్న వసంత రాయుడు, తను వెంకటాపురం వచ్చి నపుడల్లా ఆమె గురించి మంచి, చెడ్డలు విచారించుతుండేవాడు. ఆమె మీద ఏర్ప డిన సానుభూతి, కరుణతో హృదయం ద్రవించి ఒక విధమైన ఆప్యాయత అతనిలో చోటుచేసుకుంది. అతని ఆప్యా యతకు ఆమె కరిగిపోయేది. ఆమె హృదయం అతని మాటలకు స్పందిం చేది. ఒక విధంగా ఇరువురూ చీకటి కుహ రంలోంచి బయటపడాలని చూ సేవాళ్ళే!

*  *  *

"లేవండి దొరా!" అన్న కోటప్ప గొంతుకతో రాయుడు ఆలోచనా స్రవంతికి అడ్డుకట్ట వడింది. రాయుడు లేచి సల సల కాగిన నీటితో స్నానమాచరించి, భోజన మారగించి, చుట్ట వెలిగించి కోట ప్పతో పిచ్చాపాటీలో మునిగి వున్నంతలో రమాయమ్మ వచ్చినట్లుగా వార్త వచ్చింది కోటప్ప లేచివెళ్ళి సాదరంగా ఆమెను ఆహ్వానించి తీసుకువచ్చాడు. ఆమె తలుపు వారగా నిలబడివుంది. అంతకు ముందు రోజు రమాయమ్మ గారికి వాళ్ళ ఇంట్లో జరిగిన అవమానం జ్ఞప్తికి వచ్చి, ముందు ఆ విషయం రాయుడు దొరకు ఏ కబురు పెట్టనందుకు కోటప్పసిగ్గుతో కుంచించుకు పోయాడు. తన్నుతాను నిందించుకున్నాడు ఎంతో బాధతో, "దొరా, అమ్మగారు ఇక బాధలు పడలేరండి!" అన్నాడు. ఎట్లా మొదలుపెట్టాలో తెలియక సతమతమ య్యాడు. ఆ విషయం చెప్పాలంటే తన నోటంట రావటంలేదు. ఎంత అవమాని కరమైన పని! విషయం గ్రహించిన రమాయమ్మ, "కోటప్పా, దొరగారితో నేను విన్నవించుకుంటాను." అంటూ కొంచెం తను రాయుడుకు కన్పించేట్లుగా వచ్చింది. కోటప్ప లేచి పశువులకు మేత వేయటానికి కొట్టం లోపలికి వెళ్ళాడు.

దీపం వెలుగులో ఆమె ముఖం రాయు డుకి స్పష్టంగా కన్పించుతున్నది. కళ్ళు లోనికిపోయి, దవడలు మరీ పీక్కుపోయి చీరచెంగు నెత్తిన కప్పుకుని శోకదేవతలా వుంది. రాయుడిని చూడగానే ఆమెకుఏదో ఆసరా దొరికినట్లుగా అనిపించసాగింది.

చుట్ట పొగ వదులుతున్న రాయుడు ఆమె వంక చూస్తూ ఆతురతగా అన్నాడు. "మరలా ఏమైంది!" గంభీరమైన ఆ కంఠం విని చాల రోజులయింది. తన్ను గురించి అడిగేవారు ఒకరున్నారు. తన కష్టాలు ఓపికతో విని ఓదార్చేవారొక రున్నారు. చల్లని గాలి ఆప్యాయతతో తగిలి వర్షించే మేఘంలా అయిపోయింది రమాయమ్మ. ఆమె కళ్ళు జల-జల వర్షిం చాయి ఎప్పుడూ ఇంత బేలకాని రమాయ మ్మని చూసి స్థాణువైపోయాడు. నెమ్మ దిగా లేచివెళ్ళి, చేత్తో తల నిమిరాడు. తల మీద చెంగువదులుగా పట్టుకుని ఉండటం వల్ల జారిపోయింది. ఆ దీప కాంతిలో ఆమె తలవంక చూసి నిశ్చేష్టుడైపోయాడు. ఆమె జుట్టు ముడి కత్తిరించబడి వుంది. రమాయమ్మ ఒక్కసారి అతని హృదయం మీద తలఫెట్టుకుని గట్టిగా ఏడ్చింది. అతనికి లీలగా అర్థమైంది. అంతకు ముందోసారి ఈ వూరు వచ్చి నపుడే తను గ్రహించాడు రమాయమ్మకు, తనకు మధ్యన పవిత్రమైన సంబంధం నీచంగా అంటగట్టిన పుకార్లు ఊళ్ళో వ్యాపించి ఉన్నట్లు. ఆ పుకార్ల ఫలితమా యిది ? ఈ అవమానానికి తనెంత వరకు బాధ్యుడు ! ఏ స్త్రీ అయినా అటువంటి అవ మానాన్ని భరించి బ్రతకలేదు. స్త్రీలోకం మానమర్యాదలను చీరివేసి, జన్మ జన్మలకు తల ఎత్తుకోకుండా చేసే మిక్కిలి పాపకార్యం అది!

"నేనప్పుడే చద్దామనుకున్నాను." రమాయమ్మ గొంతు గాద్గదిక మయింది."మీరు ఈ రోజు వస్తారని .... ఆఖరిసారి మిమ్మలను చూసి పోతాను!" ఆమె గొంతు పూడుకుపోయింది.

తన కర్తవ్య మేమిటి? ఈ దిక్కు మాలిన వూళ్ళో ఇవాళో, రేపో చచ్చిపో తుంది. వాళ్ళ కుటుంబ వ్యవహారాల్లో కలగజేసుకుంటే తన మాట వింటారా వాళ్ళు. పైగా నీచకార్యం ఆమెకు అంట గట్టి ఆమె పీడ ఏదో విధంగా వదిలించుకో చూస్తున్నారు.

ఇరువురూ ఆ విధంగానే నిల్చుని పోయారు. కందిరీగల్లా ముసురుకున్న ఆలోచనలతో అతని బుర్ర వేడెక్కి పోయింది. అంతలో, చిక్కటి చీకటిలో సన్నని వెలుగురేఖలా అతని మస్తిష్కంలో ఒక ఆలోచన మెదిలింది. ఆ విధంగా అయితే ఆమెకు ఒక దారి ఏర్పడుతుంది. ప్రక్కగా చూస్తున్న రాయుడు ఆమె కళ్ళ లోకి చూశాడు. ఎర్రగా ఉబికిఉన్న ఆమె కళ్ళలో దైన్యం గోచరించింది. పులివేటు తిని కుప్పలా కూలిపోయిన అమాయకపు గోవుచూపుల్లా వున్నాయి. కాని, ఈమె అంగీకరిస్తుందా! అంత ధైర్యం వున్నదా ఈమెకు? ఏదో నిశ్చయానికి వచ్చినట్లుగా ఆమె రెండు భుజాలు పట్టుకుని తనవైపు తిప్పుకున్నాడు.

# అజ్ఞాత నేపథ్యం

హరివింటి ప్రతిబింబ
మగుపించె నొకచోట
కాని, బింబమ్మెచట
కానుపించగ లేదు.

*

తూరుపూ పడమరా
దక్షిణం ఉత్తరం
దానికై చూచితిని
కానరానే లేదు!

*

ఏదో సంగీత ప్రతి
నాదమ్ము వినిపించె
కాని, ఆ కమనీయ
గానమ్ము వినవైతి

తంబుర సితారలో
వేణువున వీణలో
వినిపించు నేమోయని
వెదకితిని - నిష్ఫలము!

*

ఏ పుష్ప సౌరభ
మ్మెగసి వచ్చెనొ కాని
అసలు కుసుమమ్ము నా
కగుపించదలెయ్యె

కొమ్మలో, రెమ్మలో
పొదరింటి గదులలో
పెను తీవె యెదలలో
ఎంత వెదకిన నను క
న్పించనే లేదు మరి!

*

ప్రణయినీ స్పర్శాను
భవ మేదో కల్గినది
కాని, ప్రియతమ యెదుట
కన్పట్టనే లేదు
ఆమె కోసము, కొండ
లందు, లోయల ముందు,
మిన్ను దారుల లోన
మున్నీటి యలలలో
అన్వేషణము సేయ
వ్యర్థమయ్యెను తుదకు!

*

(శ్రీ సంజీవదేవ్ ఆంగ్లకృతి
"Sources Unknown"కి
అనుకృతి.)

—తపస్వి

"నేను తీసుకు వెళ్ళిపోతాను నిన్ను!" వసంతరాయుడు కంఠం ఆ నిశ్శబ్ద వాతావరణంలో స్పష్టంగా విన్పించుతున్నది. "నా కోటలో వుందువుగాని. ఎవరూ తాకరు. వేలెత్తి చూపరు" రమాయమ్మ కళ్ళలోకి సూటిగా చూస్తూ. "నేను ఎంతో ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాను" అతను కొంచెం ఆగి "నీ నిర్ణయం ఏమిటో కూడా చెప్పు" అన్నాడు.

అతని మాటలకు నిర్జీవమైన ఒక నవ్వు నవ్వి, "ఈ పాపిష్టిదాన్ని తీసుకుపోయి మీ కోటలో పెట్టుకుంటే, తరతరాలుగా వస్తున్న మీ కీర్తి, ప్రతిష్ఠలు ఒక్కసారి తుడుచిపెట్టుకుపోతాయి" అంది. ఆమె కళ్ళలో పత్తిగిల్లే నీటిని చీర చెంగుతో అద్దుకుంటూ. "నేను విధవను. నాకు బ్రతుకే ఒక శాపం. చావే శరణ్యం. దయచేసి నన్ను పోనివ్వండి!" అంటూ, వసంతరాయని చేతులు తొలగించుకుంటూ పోబోయింది. పోబోతున్న ఆమెను గబుక్కున రెండు చేతులతో అడ్డగించాడు. అతని ముంజేతి కంకణం దీపం వెలుగులో మిలమిల మెరిసింది.

"రమా. నన్నర్థం చేసుకో!" వసంతరాయుడు కంఠం ప్రాధేయపూర్వకంగా కొంచెం వణికింది, "నువ్వు విధవవే కావచ్చు. బాల్యంలోనే భర్తను పోగొట్టుకున్నావు. కోటలో వుంపుడుకత్తెలా వుండమనటం లేదు నిన్ను. అంత నీచుణ్ణికాను." అతను కొంచెం ఆగి నెమ్మదిగా, స్పష్టంగా చెప్పాడు. "నిన్ను పునర్వివాహం చేసుకుంటాను." అతని కంఠం అభ్యర్థనగా మారింది. "నువ్వు కూడా అంగీకరించు. ప్రాసాదంలో నిరంతరం ఏలే చీకటిని తరిమికొట్టి దీపం పెట్టు. అదే నేను కోరేది." అతను వుద్వేగంతో చెప్పుకుపోతున్నాడు. "నీ రాకతో నాకు తోడుగా ఇంతకాలం నన్నంటి వుండే రాచరికాలూ, పరగణా పెత్తందారీతనాలూ కొత్త ప్రతిష్ఠలు ఎదురు తిరిగితే వాటిని అక్కడికక్కడే త్యజించటానికి కూడా సంసిద్ధుడనై వున్నాను. ఎండి మోడులా వున్న నా జీవితం చిగురు పట్టింది. నాలో నిరంతరం చెలరేగే పెను తుఫానులు, అగ్ని గోళాలు, చిమ్మ చీకట్లు నీ రాకతో వెనుదిరిగిపోతాయి." వసంత రాయుడు దూరంగా చూస్తూ అన్నాడు. "ఇదంతా నా స్వార్థం కోసం కావచ్చు. నువ్వు దూరమైపోతే నేను భరించలేను. ఎంతోకాలం ఆవేదనల్ని ఈ గుండెల్లో దాచుకున్నాను...." వసంతరాయుడు తన చేతిని వక్షస్థలానికి అదుముకున్నాడు." ఈ క్షాత్రిమష రాచరికాలు. నన్ను బందీగా చేశాయి. ఇంతకాలం పెదవి విప్పి మాట్లాడనీయలేదు."

రమాయమ్మ ప్రాణ్పడి వింటూవుండి పోయింది. ఆమె భయంతో. గాలి కూడా గట్టిగా పీల్చుకోలేకపోతోంది. తనకు భగవంతుడు పరీక్షపెడ్తున్నాడు. ఈ పరీక్షకు నిలబడగలదా! విధవా వివాహమా! ఈయనకు మతిచలించలేదు కదా! తన సౌందంతా వెళ్ళగ్రక్కి ఈయనకు బాధ కల్పించింది. తన మార్గమేమిటి! వసంతరాయుడు వెంబడే వెళ్ళిపోవటమా?! లేక ఇక్కడే కృశించి చనిపోవటమా? ఇప్పటికే పుకార్లు వూరంతా వ్యాపించాయి. పవిత్రమైన స్నేహ సంబంధాన్ని అసహ్యంగా చిత్రించి, రాచిరంపాన పెట్టి కొప్పుముడి కత్తిరించారు. తన మరిది పలికిన ప్రగల్భాలేమిటి? రాళ్ళతో కొట్టి చంపించుతాడా! ఏది దారి! ఏది దారి!

కదలక మెదలక నిల్చుండిపోయిన రమాయమ్మను చూసి వసంతరాయుడు అన్నాడు." విధవా పునర్వివాహాలు ఇప్పుడు లేకపోవడంవల్ల కొత్తగా వుండవచ్చు. కాని, మన పూర్వీకుల్లో వుండేవి కావా! మరలా కొంతకాలం తర్వాత ఉంటాయి.... అతను కొంచెం ఆగి, అవతల దూరంగా వెన్నెట్లో కన్పించే తాటితోపు వంక చూస్తూ అన్నాడు ఈ నేలంతా తురుష్కమయం అయిన తర్వాత. ఒంటరిగా వుండే స్త్రీ జాతికి మరింత విపత్తు వచ్చిపడింది. ఇన్ని వందల సంవత్సరాల నుంచి పాతుకుపోయి ప్రత్యేకత సంతరించుకున్న మన దక్షిణదేశపు నాగరికతకు, కట్టుబాట్లుకు. ఆచార వ్యవహారాలకు ముప్పు వచ్చిపడింది. ఎన్నోకొత్తకొత్త కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు ఉత్తరాది నుంచి దిగుమతి అయి, మనకు తెలీకుండానే మన నాగరికతలో చోటు చేసుకున్నాయి. మన పూర్వీకులు నివసించిన సమాజం క్రమేణా మరుగై పోతున్నది. అనంతమైన ఈ కాల ప్రవాహంలో మార్పు అనేది మనకు తెలీకుండానే నిరంతరం జరుగుతూనే వుంటుంది. ఎటు తిరిగి మార్పును స్వీకరించేముందు కొత్తలో కొంచెం చేదుగా వుంటుంది."

వసంతరాయుడు నోటి నుంచి వెడలుతున్న ప్రతి ఒక్క అక్షరం రమాయమ్మ మస్తిష్కంలోకి ఎక్కి. ఎడతెరిపిలేని ఆలోచనలతో సతమతపరుస్తున్నాయి. వసంతరాయుడువంటి ఉన్నత వంశస్థుడు, కార్యశూరుడు, తన్ను హృదయపూర్వకంగా కోరుకుంటున్నాడు. ఇక్కడ కటిక దారిద్ర్యం అనుభవిస్తూ, అవమానాల పాలౌతూ, కుక్కకన్నా హీనంగా చావలేక

ప్రతికటంకంచె ఒక్కసారి ఏ సమూహ్యా. గొమ్యా చూసుకోవటం ఉత్తమమైన మార్గం. అంతలో మరలా వసంత రాయుడ్ని చూడగానే కొండంత ధైర్యం వస్తుంది. చాలసేపటి వరకూ ఏమీమాట్లాడ కుండా వుండిపోయిన రమాయమ్మను చూసి వసంతరాయుడు చొరవతోఅన్నాడు. "నువ్వేమీ నిర్ణయం తీసుకోలేవు గనుక నేను చెప్పినట్లు చెయ్యి!"

ఏమి చెప్పబోతున్నాడో అనుకుంటూ కంగారుగా అతనివంక చూసింది రమా యమ్మ.

"వచ్చే పున్నమి దాటి పది రోజుల తర్వాత అంటే వచ్చే అమావాస్య ఐదు దినాలు గడ్డనగా, రెండో జాము మొద లయ్యే టప్పుడు మన ప్రయాణం. అప్పటికి సరిగ్గా నెల పొడుస్తుంది. తెల్లవారే సరికల్లా కోటలో వుంటాము."

చెప్పటం ముగించిన వసంతరాయుడు, ఆమెముఖంలోనికి చూస్తూవుండిపోయాడు.

వసంత రాయుడు మాటలతో మరింత భయకంపితురాలై పోయింది రమాయమ్మ ఒక్క క్షణం ఆమె గుండె కొట్టుకోవటం ఆగిపోయింది. తనేదో ఉధృతమైన ప్రవాహ వేగానికి కొట్టుకుపోతున్నది. అశాంతితో కొట్టుమిట్టాడుతున్నది. తన కేదో గట్టి ఆలంబన కావాలి అది లేక పోతే తనే వుండదు. దయనీయమైన తన స్థితి తనకే అసహ్యాకరంగా వున్నది. అటు వంటి స్థితిలో తనకుతానే నిలదొక్కుకుని చేరువలో వున్న ఆలంబనాన్ని చుట్టుకుని పోవాలి. బేలగా ఉన్నంతకాలం, కాలరా యటం, బలవంతుల స్వభావమే అనిపిం చింది. రమాయమ్మ ఆలోచించిన కొద్దీ, ఆలోచనలు పదునెక్కి, తక్షణ కర్తవ్యాభిముఖురాలినిగా తీర్చిదిద్దు తున్నాయి.

మౌనంగా వుండిపోయిన ఆమెను పట్టి కుదుపుతూ రాయుడు అన్నాడు. 'నువ్వేమీ వ్యాకులత చెందనవసరం లేదు." అతను కొంచెం కంగారుగా, "మరి, త్వరగా ఇల్లు చేరుకో!" అంటూ కోటప్పను పిలిచాడు.

కోటప్ప రాగానే ఆమెను ఇంటివరకు దిగబెట్టి రావలసిందిగా చెప్పాడు కోటప్ప ఆమెను భోజనం చేసి వెళ్ళవలసిందిగా వేడుకున్నాడు. రెండు రోజుల నుంచి ఆమె ఆవేదనతో పచ్చిగంగ కూడా ముట్టడంలేదు. వసంతరాయుడు బలవంతం మీద రెండు మెతుకులు కెలికింది, తర్వాత ఆమెను సాగనంపటానికి కోటప్ప వెనక వెళ్ళాడు. కొంత సేపయిన తర్వాత కోటప్ప తిరిగి వచ్చి, "దొరా! ఆమెకు



అద్వైతం

చిత్రం : ఎ. భగవతిరావు, కాశీబుగ్గ

రెండు మెతుకులు పెట్టడమే కష్టంగావుంది. అందుకనే, ఆమె ఇక్కడకు వచ్చి పోయినా, ఎక్కడోచోట కడుపునింపు కుంటుందిలే అని పూడుకుంటున్నారట." అని చెప్పాడు. కోటప్ప మాటలు విన్న వసంతరాయుడు హృదయం బాధతోమూలి గింది. ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయాడు. చాలసేపు వారిద్దరి మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది. అంతలో దూరం నుంచి వినవస్తున్న గుర్రపుడెక్కల శబ్దా నికి ఇద్దరూ ఈ లోకంలోనికివచ్చి వడ్డారు. గుర్రపుడెక్కల చప్పుడు వాళ్ళకు మరింత దగ్గరపడడంతో, వసంతరాయుడు లేచి బయటకువెళ్ళ సన్నద్ధుడౌతూ కోట ప్పతో'నరసనాయుడుగారువస్తున్నది. అన్ని ఏర్పాట్లు త్వరగా చేయించు,' అంటూ ముందుకు సాగిపోయాడు. గుర్రం దిగి లోనికివస్తున్న నరసనాయుడ్ని సాదరంగా ఆహ్వానించి లోనికి తీసుకు వచ్చాడు, వసంతరాయుడు.

నరసనాయుడు, వసంతరాయుడు పూరి నించే వస్తునాడు. అతను వశువులు కొనడం. అమ్మడం మున్నగు వ్యాపా రంలో వాసికెక్కాడు, ఈ పరిగణా నుంచి ప్రక్క పరగణాకు - ప్రక్కనాడు నుంచి. యీనాడుకు ఇంకా సుదూర ప్రాంతాలకు పశువుల్ని తోలుకుపోయి, పెద్ద వ్యాపారం చేస్తూ ధనం గడిస్తూ వుంటాడు, వసంత

రాయుడు పశువుల్లో కొంత మందను కొనాలని వచ్చాడు. మేలైన జాతి పశువులను ఎన్నుకునేందుకు స్వయంగా వచ్చాడు.


ఆ మర్నాటి దినం నరసనాయుడు తను కొనబోయే మందను ఎన్నుకునేటప్పటికి మిట్ట మధ్యాహ్నం దాటిపోయింది. ఆ తర్వాత వసంతరాయుడు తన గ్రామానికి బయలుదేరాడు. తను ఎన్నుకున్న మందను కొద్దిరోజులాగి తోలుకు పోవచ్చునని, నరసనాయుడు కూడ అతనితో అనుసరించాడు. పొద్దు వాటారిపోతోందని, ఇరువురూ తమ గుర్రాల్ని వేగంగాపోనిస్తున్నారు.

వారు అలా ఒక చిన్న గుట్టనెక్కి, దిగువనున్న డొంకకు అభిముఖంగా గుర్రాన్ని దింపుకుంటూ వచ్చారు. ఆ డొంక గడిచిన తర్వాత, తూర్పు దిక్కే అభిముఖులై పోతున్నారు. ఇతలో గాలి వాటుకు దూరంనించి ఏదో చప్పుడు విన్పించి వసంతరాయుడు దృష్టి వెనక్కి సారించాడు. దూరంగా తాము దాటివచ్చిన డొంక కవతల తుప్పల చాటునుండి దుమ్ము రేపుకుంటూ, నాలుగయిదు గుర్రాలు విపరీత వేగంతో దూసుకు వస్తున్నాయి. వాళ్ళు దారి దోపిడీ మూకని గ్రహించాడు. తమను రహస్యంగా అనుసరిస్తున్నారన్నమాట! ముందు వెళ్ళే నరసనాయుడు కూడ, దూరంనించి వినవచ్చే డెక్కల చప్పుడుకు, తన గుర్రం వేగాన్ని తగ్గించి, వసంతరాయుడు ఆజ్ఞకొరకు తల వెనక్కి త్రిప్పి ఎదురు చూడసాగాడు. త్వరగా పదమన్నట్టు సంజ్ఞచేసి, కళ్ళెం తాళ్ళు వదిలి గుర్రాన్ని గట్టిగా తట్టాడు వసంతరాయుడు. ఉన్నటుండి ఒక్క గెంతులో వేగాన్ని పుంజుకుంది. నాయుడు కూడా వేగంగా అనుసరించాడు. ఇరువురూ తుప్పలు దాటుకుంటూ, ఎండిపోయిన జొన్నచేల మధ్యంగా పరుగు పెట్టించాడు. కొంత దూరంలో, తుప్పలు పేర్చిన కడిమి కన్పించింది. త్వరగా ఆ కడిమిని చేరుకుని, అక్కడ వాళ్ళని ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నాడు వసంతరాయుడు. వాళ్ళు కడిమి చేరుకుని కత్తులుదూసి, సన్నద్ధులయేటప్పటికే వెనకనుంచి గుర్రపు డెక్కల చప్పుడు మరింత చేరువయ్యింది. కడిమి చాటున వున్న గుర్రాల్ని గమనించకుండా పోతున్న ఆ రౌతుల్ని ముందునుంచి, వెనకనుంచి ముట్టడించాలని నిర్ణయించుకున్నారు. నరసనాయుడు గుర్రం అమిత వేగంతో రౌతుల గుర్రాలను, దాటుకుంటూ ముందుకు దూసుకుపోయింది. రౌతులు కేకలేసుకుంటూ, తమ తమ గుర్రాల్ని చెళ్ళున బాది వెంబడించసాగారు. చేతనున్న కత్తుల్ని గాలిలో ఝళిపిస్తూ. వాళ్ళని కొంత దూరం పోనిచ్చి ఒక్కసారి సుడిగాలిలా, వసంతరాయుడి గుర్రం వాళ్ళని అనుసరించింది. అమితవేగంతో పోతున్న నరసనాయుడు తన గుర్రపు కళ్ళేన్ని బలంకొద్దీ గుంజాడు. అంతటితో గట్టిగా సకిలించుకుంటూ ముందు కాళ్ళు పైకెత్తి తక్కున ఆగిపోయింది. ఆగిపోయిన గుర్రాన్ని చాకచక్యంగా వెనక్కి తిప్పాడు. ఆ ఊహించని హఠాత్పరిణామానికి దిక్కుతోచని రౌతులు రెండు వరుసలుగా చీలిపోయారు. మధ్యన వున్న నరసనాయకుడు లిప్తపాటులో కత్తిఎత్తి ప్రక్కన దూసుకుపోతున్న ఇద్దరు రౌతుల్ని గట్టిగా పొడిచాడు. అదే సమయానికి వెనక నుంచి ప్రచండవేగంగా వస్తున్న వసంతరాయుడు గుర్రాన్ని చూసి మరో ముగ్గురు రౌతులు దిక్కుతోచక చేష్టలుడిగి నిర్విణ్ణులై పోయారు. అంత, చేతనున్న కత్తితో వసంతరాయుడు వాళ్ళ జబ్బల మీద. వెన్నుమీద అతి తీవ్రంగా గాయపర్చాడు. ముగ్గుర్లో ఒక రౌతు విసిరిన కత్తి రాయుడు జబ్బను తాకుతూ పోయింది. కత్తివేటును కాచుకున్న వసంతరాయుడు మరింత రౌద్రమూర్తియై బలంగా కత్తి విసిరాడు. ఆ కత్తి దెబ్బను ఎదుర్కొనలేక నేలకొరిగిపోయాడు ఆ రౌతు. అంతటితో తతిమ్మా రౌతులు గుర్రాల్ని వెనక్కి మళ్ళించి పలాయనమంత్రం పఠించారు.

## ఇళ్ళవైపు

ఇళ్ళవైపు నడవండి
ప్రజలారా!
ఇళ్ళవైపు నడవండి
ఇల్లు లేకుంటేనా?..
వెతుక్కోండి
ఇళ్ళేలేవా?
నిర్మించుకోండి
ఎంతకాలం భరిస్తారు?
ఎండల్ని - వానల్ని - గాలుల్ని -

— విజయచంద్ర



# అరకులోయ

ఆకాశం కప్పు క్రింద
నిత్య హరిత ద్వార తోరణంగా
అనాది చైతన్యం
ఆహ్వానిస్తుంది.
నిశ్శబ్ద సూచ్యగ్ర సంస్థాయి
నా ఆత్మ.
ఉదారంగు మేఘ శకలమై
అరకు లోయలో విహరిస్తుంది

*　　*

మెలికలు తిరిగిన కొండ దారుల్లో
మలుపు మలుపునా ఒక గాలి బొర
నా శబ్ద ప్రపంచపు విలువల
వలువలను ప్రక్కకు తొలగిస్తుంది.

*　　*

కాషాయాంబర ధారి సూర్యుడు
జనపచేనులోంచి నడిచిపోతాడు.
మంచులా జారిపడే చీకటిని
చెట్లు జలజల దులిపేస్తాయి

సుదూరాన గలగల మంటున్న వాగు
ఎంతో వెతికితేగాని కనిపించదు.
ఎక్కడో గొర్రె మెడలో గంట
టింగు మంటుంది.
కార్తీక మాసపు చలి వెన్నెలలా
అవ్యక్తానందం,
అక్కడ తళుక్కుమంటుంది.

*　　*　　*

బడలిన గాయకుడి కంఠంలో
అపస్వరం లాగ,
ఉండి, ఉడిగి, కారుబూరా వినిపిస్తుంది.
నిశ్శబ్ద మంథానగరి చుట్టూ,
వాసుకి లాగ రైలు
తిరిగి జారుతుంది.

*　　*　　*

విత్తనం నుంచి వియత్తలానికి
వృక్ష గమనం లాగ,
శబ్ద ప్రపంచం నుంచి
నిశ్శబ్ద శిఖరాలకి నా ప్రాణం
అరకు లోయ నిండుగా
ఆకుపచ్చని గాలి కెరటాలు—
ఆ మౌన రాగం కొసల
ఆనంద పుష్ప పరాగ రేణువునై
ఎప్పటికైనా
పవ్వళిస్తానా?

—ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

అప్పటికి సూర్యుడు పశ్చిమాద్రికి ఒరిగిపోతున్నాడు గుట్టలంచులంబడి తుప్పల్లో మేస్తున్న గొర్రెలమంద. కాపరి అదిలింపులతో ఇంటి ముఖం పట్టాయి. వసంతరాయుడు జబ్బనించి రక్తం స్రవిస్తున్నది. నరసనాయుడు ఉత్తరీయంతో గట్టిగా కట్టుకట్టాడు. కాని రక్తప్రవాహం అది అరికట్టలేక పోతున్నది. వసంతరాయుడు తలపాగా వూడిపోవడం చేత, దాన్ని మెడచుట్టూ భుజాల మీద వేసుకుని వున్నాడు. అతని కొప్పుముడి (తెలుగు నాయకులలో మగవారు కొప్పుముడి వేసుకునే ఆచారం కాకతీయులకాలం నుంచి వుండేది, ఇప్పటికీ కొన్ని తెగలలో అటువంటి ఆచారం వుంది) వూడిపోయి జుత్తు గాలి వేగానికి ముఖానికి కమ్ముకుంటూ చిరాకు పుట్టిస్తున్నది. ఇంకా రెండామడలు పోతే గమ్యం చేరవచ్చు.

వడిగా పోతున్న వసంతరాయుడు గుర్రంతో సమంగా తన గుర్రాన్ని తీసుకు వచ్చాడు నరసనాయుడు. అతని ముఖంలో ఆందోళన ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. "ఈ నేలంతా పరహస్తమైపోయి అరాచకంగా తయారయింది. మన తాత ముత్తాతల కాలం నుంచీ వస్తున్న గ్రామ వ్యవస్థ దెబ్బతినిపోయింది. ప్రతి ఇంట్లోనూ కదుళ్ళ శబ్దం వినవచ్చేది ఇప్పుడా రాట్నాలన్నీ మూలపడిపోయాయి. వడ్రంగులు. స్వర్ణకారులు - నేతపనివారు - కమ్మరులు కుమ్మరులు ఒకటేమిటి. అందరూ ఎవరి పనులు వాళ్ళు మానుకుని దినదిన గండంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బ్రతుకుతున్నారు. ప్రజాక్షేమం నశించిపోయింది. బ్రతుకు తెరువుకోసం దూర, దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు!" అంటూ నరసనాయుడు చెప్పటం ముగించి నుదుటపట్టిన చెమటను తన రెండు భుజాలకు కప్పుకున్న ఉత్తరీయంతో తుడుచుకున్నాడు.

వసంతరాయుడు మారు మాట్లాడకుండా వింటున్నాడు. అతనికి జబ్బలో తగిలిన గాయం సలపటం మొదలుపెట్టింది. దెబ్బ చిన్నదే అయినా లోతుగా చీరుకుపోవటం వల్ల నొప్పి ప్రారంభించింది. కొంత సేపయిన తర్వాత అతను మెల్లగా మాట్లాడాడు

"వాటికి తగ్గట్టు కరువు కూడా వచ్చేటట్టుంది. దీనికితోడు జమీందారులు శిస్తు వసూళ్ళలో ఏ మాత్రం దయా, దాక్షిణ్యాలు చూపటంలేదు కదా: పెత్తందారీ పదవిలో వుండి, నిరాశతో అల్లల్లాడుతూ బ్రతుకుతున్న ప్రజల దగ్గర శిస్తు వసూలు చేసేకన్నా యీ పదవి త్యజించటమే ఉత్తమమనిపిస్తున్నది. నాయుడుగారూ!" అంటూ ఎదిలో ఉన్న ఆందోళన వ్యక్తపర్చాడు వసంతరాయుడు.

"ఇంకా తెల్లవాళ్ళ సైన్యం ఉండబట్టే మనబోటి వాళ్ళం వూపిరి తీసుకోగలుగుతున్నాం రాయుడుగారూ! అందుచేతనే, యీ మరాఠీ గుంపు, పిండార్ల గుంపుల దోపిడీలు కొంతవరకు తగ్గాయి:" అంటూ నరసనాయుడు తన గుర్రాన్ని కొంచెం అదిలించాడు.

ఇరువురూ అలా మాట్లాడుకుంటూనే, ఎరుకగూడెం దగ్గరకు వచ్చేశారు. వారు పోయే బాటకు ప్రక్కగా వున్న ఎరుకగూడెం దగ్గర ఆగి, అక్కడ చేరిన వాళ్ళతో గూడెం నాయకుడయిన లచ్చన్న కోసం కబురు పంపారు. హుటాహుటిన పరుగెత్తుకుంటూ వచ్చిన లచ్చన్న రాయుడుకు తగిలిన దెబ్బ గురించి విని, అక్కడ మూగినవారిని ఆ తుప్పల్లోవుండే



ఏదో తీగను తీసుకురమ్మని పురమాయించాడు. వసంతరాయుడు - నరసనాయుడు గుర్రాలు దిగి ఎరుకలు తెచ్చివేసిన వెదురు మంచాలపై కూర్చున్నారు. ఇంతలో తీగకోసం వెళ్ళిన వాళ్ళు రాగానే గాయానికున్న కట్టు విప్పి, ఆ తీగను ఇంకా ఏవో ఆకులతో నలిపి, రసాన్ని గాయంమీద పోసి మరో గుడ్డతో తిరిగి గట్టిగా కట్టు కట్టాడు. లచ్చన్నతో పది పదిహేను రోజుల్లో వాళ్ళ గూడెంలో వున్న పంది పెండను తోలుకురమ్మని చెప్పి, ఇరువురూ గుర్రా లెక్కి సాగిపోయారు.


కొల్లేటి భూముల్లో ఒకపాలు చవుడు ఎక్కువ. చవుడు విరిగి, మంచి పంటలు పండటానికి ఆ రోజుల్లో "పందిపెండ" వుపయోగించటం ఆచారంగా ఉండేది. పందులను ఎక్కువగా పెంచే ఎరుకల వారి దగ్గరే అది లభ్యం అయ్యేది. వసంత

రాయుడు పొలాలకు ప్రతి సం:త్సరమూ లచ్చన్న పందిపెండ తీసుకుపోయి చల్లుతాడు.

ఆసుగొల్లు, పుట్టగుంట గ్రామాలు దాటి బుడమేటి కట్ట వెంబడే ప్రయాణం సాగించారు. కట్ట వెంబడే క్రింద అక్కడక్కడా పొలాల్లో పనిచేసే రైతులు నీళ్ళ తోడే గూడలు భుజాన వేసుకుని ఇంటిముఖం పట్టారు. వసంతరాయుడ్ని చూసి చేతు లెత్తి నమస్కరించారు.

వారు కట్ట దిగి తూర్పు దిక్కు అభిముఖులై కొంత దూరం సాగిపోయారు. వూళ్ళో ప్రవేశించేటప్పటికి దీపాలు పెట్టే వేళయింది. కోట ప్రాకారందాకా వచ్చిన నరసనాయుడు-వసంతరాయుడువద్ద సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు. వసంతరాయుడ్ని

నుంచి మనస్సు నిలకడగా లేదు. ఈ మునూళ్ళ అయ్యేలా పులే పరగణాలో శిసు మొత్తం వసూలవాలట! దానిలో జమీందారుగారి పాలు పోను మిగిలినది ధాన్యం రూపంలోగాని, డబ్బురూపంలో గాని, బందరులో వేంచేసి ఉన్న తెల్లదొర వారికి కటాలట. కోట బయట అల్లంత దూరంలో ఉన్న పరసావానికుంటలో నీరు నిండుగా ఉండటంవల్ల చల్లని గాలి వచ్చి శరీరానికి తాకుతున్నది. పరసావానికుంట క్రింద కొన్ని వందల కత్తుల విస్తీర్ణ భూమి సాగవుతూ వుంటుంది. ఆ చెరువు కింద భూమి చాలా మట్టుకు వసంతరాయుడుదే. ఎంత మండుటెండలలో కూడా అది ఎండిపోవడం ఎవరూ చూడలేదు. దానిమధ్య భాగం ఎన్నో నిలువులలోతు వున్నదట!




చూచి పహారా కాస్తున్న ఇద్దరు సేవకుల్లో ఒకడు కోట ద్వారం తెరిచాడు. మరొకడు గుర్రం వెనుకనే లోనికి పరుగెత్తుకుంటూ వెళ్ళి వసంతరాయుడు గుర్రం దిగ్గానే కళ్ళెం తాళ్ళు అందుకుని ప్రక్కనే వున్న గుర్రపుశాలలోకి తీసుకుపోయాడు.

వసంతరాయుడు స్నానాదులు ముగించి కుమారుడైన ధర్మానీడుతో కాసేపు ముచ్చట్లాడి, బంధుమిత్ర సపరివారంగా భోజన మారగించి, ఒంటరిగా భవనం పైకి వెళ్ళాడు. ఆ వెన్నెల్లో చుట్టుపట్ల ప్రదేశమంతా వింత శోభను గూర్చుకుని అలరారుతున్నది. పైని నీలాకాశం ముత్యాల పందిరిలా ఉన్నది. అతని మనస్సు ప్రశాంతతను కోరుతున్నది. కచేరీ సేవకుడొకడు అందించిన జమీందారుగారి వర్తమానం చదివినప్పటి

దాచి చుట్టూ గట్ల వెంబడి కలువలు నీటి పువ్వులతో శోభాయమానంగా అలరారుతూ ఆ చుట్టుపట్ల గ్రామాలవారికే గాక, పశుపక్ష్యాదులకు కూడా దప్పిక తీరుస్తూ వుంటుంది. పూర్వమెప్పుడో కనిగిరి నేలిన కాటమరాజు గోవులు నీటికోసం ఎండిన కృష్ణను దాటి, కొల్లేటి ప్రాంతానికి వచ్చి, ఈ కుంటలో సేద తీర్చుకున్నాయట.

వదులుగా వున్న అంగరఖాను మోచేతి వరకూ పైకెగద్రోసి చేతులు కట్టుకుని పెద్ద పెద్ద అంగలతో పచార్లు చేస్తున్నాడు వసంతరాయుడు. వజ్రాలు పొదిగిన పులిగోరు, ఖరీదైన రాళ్ళతో పొదగబడిన అంగుళీకాలు చేతి వ్రేళ్ళన మెరుస్తూ, వింత సోయగాన్ని గూర్చుతున్నాయి. ఒక్కొక్కప్పుడు

శ్రీ
కృష్ణాశ్రమము
హరిజన
హరిశ్రామిక
పాఠశాల,
గుంటూరు.

హరిజన, గిరిజన తదితర దళిత వర్గములకు చెందిన బాలురకు వడ్రంగము, సిమెంటు, ఇనుప పోతపనులు వగైరాలలో ఉచిత పారిశ్రామిక విద్య నేర్పబడును. భోజనము, వసతికూడా ఉచితము. మరియు సిమెంటు పైపులు వగైరాలు, వడ్రంగము వస్తువులు, కాసు బరను వస్తువులు తయారుచేయబడును.

చేతులు వెనక్కి కట్టుకొని, మరోసారి పిట్టగోడనానుకొని దూరంగా శూన్యంలోనికి చూస్తున్నాడు. ఈ మాసూళ్ళలోనే శిస్తు అంతా వసూలు కావటం అసంభవం! పోయి నేడు వర్షాలు వెనకపట్టి చెరువులు సరిగ్గా నిండలేదు. పైగా గాల పాటులో 'తప్పు' పుట్టింది. రైతులమీద గట్టిగా వత్తిడిపెడ్తే, భూములు వదిలేసుకుంటున్నారు. బంజరుగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. అప్పుడు మొదటికే వస్తుంది మోసం. ఈ విషయాలన్నీ జమీందారుగారికి తెలియపర్చాలని నిర్ణయించుకున్నాడు. జమీందారు రాజారాయనింగారు మొరటుగా ప్రవర్తించేవాడే అయినా దివానుగారు సహృదయులే! దివానుగారి ఓపిక, విచక్షణా జ్ఞానం, సహృదయతే జమీందారుగారిని తెల్లదొరల బారినుంచి రక్షిస్తున్నాయి.

మనస్సు కుదుటపడిన కాసేపటికల్లా రమాయమ్మ అతని కళ్ళముందు మెదలింది. దీనవదనంతో నిస్సహాయంగా తన ముందే నిల్చున్నటనిపించింది. తను పెట్టిన గడువు మాటిమాటికీ పునశ్చరణ చేసుకుంటున్నాడు. ఆ రోజు తెల్లవారేసరికల్లా ఇక్కడకు వచ్చేయాలి. తర్వాత ఏదో జ్ఞప్తికి వచ్చినవాడిలా గబగబ క్రిందికి దిగిపోయాడు. కచేరి చావడిలో ఉన్న సేవకుణ్ణొక్కణ్ణి పిలిపించి, జమీందారు

# రక్తం బంతి

ఎక్కడ
నాలుగు గోడల మధ్యన
డేగ తన్నిన పిట్ట
పెటపెట కొట్టుకుంటే,
చెట్టు మీదున్న
రాబందులు పీక్కు తినేందుకని
చీకట్లో కమ్ముకుంటుంటే,
అక్కడ
ఆకాశం అంచుల్లో
ఎరుపెక్కిన కన్ను
గడ్డ కట్టిన రక్తం బంతి
ధరాతల మీద
లేచిం దొక్కసారి.

—కందుకూరి శ్రీరాములు

రాజారాయనింగారి పేరుతో ప్రత్యుత్తరం వ్రాసి, వాడిని హుటాహుటిన గుడివాడలో మకాంచేసి ఉన్న దివానుగారి దగ్గరకు పంపించాడు. ఆ ప్రత్యుత్తరంలో శిస్తు విషయాలు గురించేగాక, దోపిడీ గుంపులను ఎదుర్కొనటానికి బందరులో తెల్లవారి సైన్యాన్ని అప్రమత్తతగా వుంచవలసిన ఆవశ్యకత మొదలైన విషయాలు విపులంగా వ్రాసినాడు. మాసూళ్ళ తరుణంలో దోపిడీ గుంపులు రావటానికి అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

మాసూళ్ళు మొదలైనాయి. వసంతరాయుడు పశువులమంద ఒక్కొక్కటే ఉత్తరాది నుంచి రావటం మొదలైంది. మందకు మూడు వంద పైచిలుకు పశువులుంటాయి. కుప్పలు నూర్చటానికి పట్టిపోయిన ఆవుల్ని - బర్రెల్ని, ఎడ్లను ముందుగా తోలుకు వస్తున్నారు. దోపిడీ మూకల ప్రక్క పరగణాలోనూ, ఇంకా అక్కడక్కడా వచ్చివడ్తున్నారనే పుకార్లతో గ్రామాలన్నీ నిండిపోయాయి. ప్రతి గ్రామంలో రైతులు, పెద్దలు, యువకులు కలిసి రక్షక దళాలుగా ఏర్పడుతున్నారు. ఇళ్ళలో అటకల మీదున్న తుప్పుపట్టిన కత్తుల్ని, గండ్ర గొడ్డళ్ళనూ, బరిశెల్ని, బల్లెల్ని తీసి పదునుపెట్టించారు. వాటికి వివిధ రకాలయిన నూనెలు రాసి ఎండకు ఎండబెట్టారు. సమయం దొరికినప్పుడల్లా కత్తిసాములు - గరిడీ తిప్పడం-బరిశె బల్లెల వేటల్లో తర్ఫీదుపొందుతున్నారు. గ్రామాల్లో ప్రజలంతా సాయుధులై వున్నారని విన్న దోపిడీ మూకలు నెమ్మది, నెమ్మదిగా ఆంధ్రదేశం వదిలిపోజొచ్చినాయి. దీనికి తోడు మదరాసు. బందరు పట్నాలనుంచి దిగిన తెల్లవారి సైన్యం వాళ్ళని నలుమూలలనుంచి కమ్ముకుంటూ వచ్చి వాళ్ళ రహస్య స్థావరాలను సమూలంగా నిర్మూలించుతున్నాయి.

పున్నమిదాటి పదిదినాలు గడిచిపోయాయి. రాత్రి రెండో జాము గడుస్తున్నది. వెంకటాపురం ఊరి పొలిమేరలు దాటుతున్న వసంతరాయుడు. ముందు అధివశించివున్న రమాయమ్మను ఒక చేత్తో పొదివి పట్టుకొని గుర్రం కళ్ళెం మరో చేతిలో వుంచుకుని, మధ్య మధ్య అదిలించుకుంటూ పోతున్నాడు. పంజరం నుంచి బయటపడ్డ విహంగంలా వుంది ఆమె మనస్సు. తన ఆలంబన, తోడు, సర్వస్వం వసంతరాయుడే! మనస్ఫూర్తిగా అతన్ని నమ్ముకుని వచ్చేస్తున్నది. వెనకటి జీవితపు చేదు నిజాన్ని ఆమె తన మస్తిష్కం నుంచి తొలగించుకోవాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నది. అతను చేయి చాచగానే అందుకుని గుర్రంఎక్కిన





"పొద్దు పొడిచే యాలల్లో, పొడుగైనా నీడల్లో"

ఫోటో : డాక్టర్ కె. ప్రేమనాథ్, హనుమకొండ

మరుక్షణంలో అతని హృదయంలో తల దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. గద్గదికమైన గొంతుతో ఆమె కంఠం పెకలిరాలేదు. కాని ఒక్కమాట మాత్రం వసంతరాయుడు గుండెనుసూటిగాతాకింది.

"....నా కింక మీరే దిక్కు...." ఆమె ఇంకా ఏదో అస్పష్టంగా అన్నది. అవేమీ అతనికి విన్పించలేదు. అతను చేత్తో ఆమె భుజాలు గట్టిగా పట్టుకూ అన్నాడు.

"నా బొందిలో ప్రాణం ఉన్నంతవరకూ ఎటువంటి శంకా...."

ఆమె భయాందోళనలతో, తన చేతితో అతని నోరు కప్పేసింది.

వెంకటాపురం దూరమయ్యే కొద్దీ, ఆమెను ఆశ్రయించుకున్న బేలతనం కూడా దూరం కాజొచ్చింది. వారిద్దరి మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది చాలసేపు. గుర్రపు స్వారీలో ప్రవీణుడైన వసంతరాయుడు నెమ్మదిగా పోతున్నాడు. ఆ మసక వెన్నెల్లో మాటుమణిగి ఉన్న పూళ్ళు ఒక్కొక్కటే ఇట్టే వచ్చి అట్టే మాయమౌతున్నాయి.

బడమేటి కట్ట ఎక్కేటప్పటికి, ప్రక్కనే పుటగుంట గ్రామం నుంచి 'కొక్కొరోకో' అంటూ కోడికూతలు విన్పించసాగాయి. అప్పుడప్పుడూ దూరంగా బండి ఎద్దుల మువ్వల చప్పుళ్లు "దీన్ని మాదిగింటికి దోలు" అంటూ పాలేళ్ళ అదిలింపులూ విన్పించసాగాయి.

కోటగుమ్మం చేరేటప్పటికి తూర్పు నుంచి వెలుగురేఖలు విచ్చుకుంటున్నాయి. ముంగిసాలలో రాత్రంతా గంటలు కొట్టిన సేవకు డొకడు, తన పని చాలించుకుని పగలు గంటలు కొట్టబోయే మరొకరికి ఆ కార్యభారం అప్పగించి పోబోతూ అక్కడే నిల్చుని వున్న వసంతరాయుడు గుర్రాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. గుర్రం దిగినవాళ్ళు కోట ద్వారానికున్న చిన్న ద్వారంగుండా లోనికి పోయినట్టు వాడు చూడలేదు. చిన్న ద్వారం తెరిచిన సేవకుడు కోట ద్వారాలు కొంచెం తెరిచి, నోరు తెరుచుకుని, కళ్ళప్పగించిచూస్తున్న వాడి చెవిలో ఏదో వూది, ఆ గుర్రం కళ్ళెం తాళ్ళు అందుకుని లోనికి తీసుకు పోయాడు.

బారెడు పొద్దు ఎక్కేటప్పటికి వూరంతా గుప్పుమంది. పరగణా పెత్తందారుగారు ఎవర్నో తీసుకువచ్చినట్లు. తన మేడ రెండవ అంతస్తులో వూగుడు బల్లమీద కూర్చుని చుట్టతాగుతున్న గంగినీడు చెవిలో పడింది. ఆ వార్త మోసుకువచ్చిన రంగప్పను సాగనంపి, దూరంగా చెట్ల గుబుర్లోంచి కన్పించే వసంతరాయుడు ప్రాసాదం వేపు దృష్టి సారించాడు. చుట్టూ ఎత్తైన కోట. కోట గోడలపై నుంచి పాడుబడినట్లు కన్పించే లోపలి ప్రాసాదం- 'వసంతరాయుడు తాత పోయినప్పటినుంచి ఆ వైభవం తగ్గింది' అనుకున్నాడు. పరగణా పెత్తందారీతనం కోసం జమీందారు దగ్గర, తెల్లవారి దగ్గర ఎంతగానో ప్రయత్నించి, దివానుగారివల్ల ఆ కార్యం సఫలీకృతం కాకపోయినప్పటినుంచి వసంతరాయుడుకు ప్రతి విషయంలోనూ ఎదురు నిల్చినాడు. అతనికి మెరుపువలె ఏదో ఆలోచన వచ్చింది. క్షణంలో ముఖంలో చిరునవ్వు లీలగా మెదిలి మాయమయింది. అనాలోచితంగా అతని ఎడమ చెయ్యి మీసం మీదకెళ్ళింది. ఈ కరువు రోజుల్లో రైతులు ఎట్లాగూ శిస్తు కట్టరు. తెల్లవారి ఖజానా నింపాలన్నా, రాజుగారు అప్పులు చెయ్యవలసిందే! లేకపోతే జమీందారీకే ముప్పు! రాజుగారికి కావలసినదేదో తనదగ్గరుంది! వసంతరాయుడు దగ్గరేముంది! తాతల నాటి నుంచి ఆపద వి ఉంది కాబట్టి, నలుగురూ చేరుతారు. చేతులెత్తి మొక్కుతారు. వెంటపడతారు. రాజాగారిని ఆపదల్లో ఆదుకోలేని ఆ ప్రజాభి సం ఎందుకు? ఉబికి వూరేగనా! అప్పుడు ఆ పుచ్చలమారి దివాను పాలుపడ్డాడు తన పాలిట. రాయుడు తాత పోయినపుడు తను రాజాగారి దగ్గరకు వెళ్ళి, అంతా తనకు అనుకూలంగానే జరిపించుకున్నాడు. ఆ దివాను మధ్యలో అడ్డుపడి తనకు ఆ పెత్తందారీతనం రాకుండా చేశాడు. తెల్లవాళ్ళు కూడా దివానుకు అనుకూలంగా చేశారు. తనకు ఎందు చేతో గట్టిగా అనిపిస్తున్నది — ఈసారి



"చీకటి నదిలో దీపం పడవలు"

చిత్రం : యు. గోపీచంద్, తెనా

బ్రహ్మాండమయిన కరువు వస్తుందని కరువు వస్తే తన పంట పండిందనే లెఖ్ఖ: దారిద్ర్యంతో ఊరు వదిలి పారిపోయే రైతులకు ఎంతో కొంత అప్పులు పెట్టి, వాళ్ళ భూముల్ని స్వాధీనపర్చుకోవచ్చు! దానికితోడు రాయుడు ఎవతెనో లేవదీసుకు వచ్చాడు. ప్రజల్లో అతనికున్న పలుకుబడిని లేకుండా చెయ్యాలంటే ఇదొకచక్కని అవకాశం. పుంఖానుపుంఖాలుగా వచ్చే ఆలోచనలు, క్రింద నుంచి వినవచ్చే మాటలతో తెగిపోయాయి. గబ గబా క్రిందకి దిగివెళ్ళాడు గంగినీడు.

* * *

పురోహితులతో ఒక రోజు ముహూర్తం నిర్ణయించి గుట్టుచప్పుడు కాకుండా, తన కోటలో నున్న గుడిలో రమాయమ్మ మెడలో తాళికట్టాడు వసంతరాయుడు. పరగణాఅంతా విడ్డూరంగా చెప్పుకున్నారు. వసంతరాయుడు వ్యతిరేకపక్షంవారువచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకున్నారు. గంగినీడు అండదండలతో విషప్రచారం ప్రారంభించారు. దేశానికి అరిష్టం వచ్చిపడిందని, కలికాలం వచ్చిందని, ప్రజలు ఎన్నో కష్టనష్టాలకు గురికావలసి ఉంటుందని బోధప్రారంభిచారు. తన మీద జరిగే విషప్రచారం విన్న వసంతరాయుడు ఎక్కువగా పట్టించుకోకనవ్వుతూ కొట్టిపారేశాడు. ఇటువంటివేవో జరుగుతాయని ముందుగానే అతను వూహించాడు. మౌనంగా వుండిపోయి, కన్నీటితో తల వంచుకునే రమాయమ్మ తలను ఓదార్పుగా పైకెత్తి, ఆ కన్నీటిని తన చేత్తో తుడిచివేసి, అనునయంగా ధైర్య వచనాలు చెప్పుతున్నాడు.

ఆ ప్రాసాదంలో వసంతరాయుడుబంధుమిత్రులందరూ ఆమెను చూసి దూరం దూరంగా తప్పుకు తిరుగుతున్నారు. ధర్మనీడు మాత్రం మొదట్లో ఆమె దగ్గరకు రావడానికి సంశయించినా—రోజులు గడిచినకొద్దీ కొంచెం మాలిమి అయి, ఆమె గదిలోకి వచ్చి ఆడుకుంటున్నాడు. ఒక్కోసారి ఆమె చెంతనే కూర్చుని భోజనం చేస్తున్నాడు. కొంతవరకు అతనితోనె ఆమె పొద్దుపుచ్చుతున్నది. అతను ఏ దినమయినా రాకపోతే, ఆమె తహ తహలాడాడుతూ వుంటుంది. అతన్ని చూడగానే ఆమెలోని మాతృప్రేమ పొంగిపొర్లుతుంది.

* * *

ఎర్రబారి ఉన్న సూర్యబింబం నెమ్మది నెమ్మదిగా దూరంగా ఎక్కడో కుంచించుకుపోతోంది. మరి కాసేపటికల్లా సంజ చీకట్లు అలుముకు వచ్చాయి. చెట్లమీద గూళ్ళకు చేరుతున్న పక్షుల కిలాకిలా రావాలతో చుట్టుపట్ల వాతావరణం నిండి ఉంది. దూరంగా పరసావానికుంట నించి వీచే చల్లని గాలితో, ఆ వాతావరణమంతా ఆహ్లాదకరంగా ఉంది.

పిట్టగోడ నానుకున్న వసంతరాయుడు, ప్రక్కనే నిలబడి ఉన్న రమాయమ్మతో పరసావానికుంట గురించి చెప్పుతున్నాడు.

"ఈ సంవత్సరం వర్షాలు సరిగ్గా కురవకపోవటం వల్ల కుంటనిండలేదు. పైగా ఎన్నోవందల కత్తుల విస్తీర్ణం భూమి సాగవుతున్నదికదా! అందుచేత నీళ్ళు బాగా తగ్గిపోయాయి." అతను చెప్పటం ఆపి దూరంగా కన్పిస్తున్న చెరువువంక కాసేపు చూశాడు. ప్రతి సంవత్సరం ఎవరో ఒకరు దానిలో పడి చస్తూఉంటారు. బలి కోరుతూ వుంటుందంటారు ప్రజలు" అని చెప్పటం ముగించాడు.

చాలసేపు మౌనంగా వుండిపోయింది రమాయమ్మ. "ఇంక దిగివెళ్దాం." అంటూ ముందు దారి తీసింది. ఆమెకు ఆ చెరువు గురించి ఆలోచించబుద్ధిపుట్టలేదు.

మాసూళ్ళు పూర్తి అవుతున్నాయి. శిస్తు చాల తక్కువ జమ అయింది. శిస్తు సరిగ్గా వసూలు కావటం లేదని రాజాగారు మండిపడ్తూ, వసంతరాయుడుకోసం అత్యవసరంగా కబురంపారు. పరగణా అంతా చాల ఉద్రిక్తంగా తయారయింది. వసంతరాయుడుకి ఏదో కీడు శంకించిన జనం తండోపతండాలుగావెనుకనే బయలుదేరారు. ఊళ్ళో గడిచినకొద్దీ. ఆ ఊరి ప్రజలతో కొత్త ఊళ్ళ ప్రజలు కలిసి

# *క్యాస్ట్రోకి ఓ కవిత

అరుణోదయం అవుతుందని
అన్నావు నువ్వు:
అందుకే, రా! పోదాం!
అనంత రాజపథాలమీద—
నీవు ప్రేమించిన
పచ్చని మైదానాన్ని
వి ్ క్తం చేయడానికి
రా! పోదాం!
మన అడుగు జాడలనుండి
అవమానాల చిహ్నాలను
చెరిపేతాం.
వేగంగా, అతి వేగంగా
విప్లవ నక్షత్రాల్తో కలిసి పయనింతాం:
గెలుచుకుంటే గెలుచుకుంటాం—
లేదా—మృత్యువుని కలుసుకుంటాం.

తొలి ప్రేలుడుకి ఉలిక్కిపడి
మేల్కొంటుందీ కీకారణ్యం;
అన్ని వైపులా వాయు మండలం
అతి నిశ్శబ్దమైపోతుంది;

"రిఫార్మ అగ్రేరియా" అన్న నీ పొలికేక
"అన్నార్తులకి అన్నం
అన్యాయ పీడితులకి న్యాయం
బానిసలకి స్వాతంత్ర్యం"
అన్న నీ నినాదం
దశదశల ప్రతిధ్వనించినప్పుడు
మేమంతా నీ వెంటే వుంటాం....

వెల్లి విరిసే
వివేచనా శక్తితో
మేమంతా నీ వెంటే వుంటాం..

ప్రొద్దువాలడంతోపాటు
క్రూరాత్ములతో పోరాటం ముగిసినప్పుడు
అంతిమ సమరానికి నువ్వు ఆయత్తం
అవుతున్నప్పుడు
మేమంతా నీ వెంటే వుంటాం....

క్యూబా విసిరే వాడిబల్లెం పోటుకు
ఈ అడవి మృగాలకు తగిలిన
గాయాల్లోంచి
రక్తం చిమ్ముతున్నప్పుడు
సగర్వంగా
మేమంతా నీవెంటే వుంటాం....

తుపాకీలూ
తూటాలూ
మిట్టలూ, గుట్టలూ, గట్లూ
కావాలి మనకు, అంతే,
ఇంకేమీ వద్దు
మన దారిలో కంచు కోటలు అడ్డు నిలిచినా
మన ప్రస్థానం ఆగదు
అమెరికా ఖండ చరిత్ర యాత్రలో
మన గెరిల్లాల అస్తికలను భద్రపరచడానికి
క్యూబా కన్నీటి దుప్పటీ కావాలి; అంతే;
అంతకంటే యెక్కువ మరేమీ వద్దు.

రచన: **చేగువేరా**

అనువాదం: **దాశరథి**

* క్యూబా ప్రధాని ఫెడరల్ కాస్ట్రో

---

వందల సంఖ్యలో-చివరకు వేల సంఖ్యలో కదిలారు. వసంతరాయుడు వలదని వారిస్తున్నా వినేదెవరు? మహా ప్రవాహంగా సాగిపోయే జనసమూహానికి ముందున్న వసంతరాయుడు యుగయుగాల నుంచి అణిగిమణిగి ఉన్న జాతిని తన మంత్రోపదేశంతో ఒక్కసారి మేల్కొనేటట్లుజేసి, చైతన్యవంతంగా చేసిన ఒక మహాప్రవక్తవలె ఉన్నాడు.

మిట్ట మధ్యాహ్నం వేళకు, కనుచూపు మేరలో ఉన్న రాజావారి కోట చూడగానే ప్రజల్లో ఉద్రేకం మరింత హెచ్చిపోసాగింది. జనసమూహంతో గురజ గ్రామం నిండిపోయింది. కోటలోనికి ప్రవేశార్హత వసంతరాయుడొక్కడికే లభించింది. కోట ద్వారాలు తెరువబడ్డాయి. గుర్రం మీద అధిష్ఠించిఉన్న వసంతరాయుడు లోనికిపోగానే మరలా కోట ద్వారాలు మూయబడ్డాయి.

కోటపైని బురుజులమీద రాజావారి సైనికులు తుపాకులు పట్టుకొని గస్తీ తిరుగుతున్నారు. కోటవెలుపల ఉద్రిక్తులైన ప్రజల చేతుల్లో - కర్రలు - ఈటెలు - కత్తులు ఉన్నాయి. ఏ క్షణంలో ఏమి వినవలసివస్తుందో అని ప్రజలందరూ చెవులు రిక్కించుకుని కాచుకుని వున్నారు. ఘడియలు, గంటలుగా మారుతున్నట్లు మొగసాల నుంచి వినవచ్చే గంటలు సూచిస్తున్నాయి

లోనికి వెళ్ళిన వసంతరాయుడుకు, దర్బారులో సింహాసనం అధిష్ఠించి వున్న రాజావారితో ఘర్షణ ప్రారంభమయ్యింది. మాటకు మాట పెరిగి ఉద్రిక్త స్థితికి వచ్చింది. మధ్యమధ్య దివానుగారు అడ్డుపడ్తూ సర్ది చెప్పుతున్నారు. వసంతరాయుడు ఖండితంగా మాట్లాడుతున్నాడని రోషంతో చేసేదిలేక, రాజాగారు ప్రక్కనే వున్న సేవకుడితో, ఒక తుపాకీ తెప్పించి వసంతరాయుడుకు గురిచేసి చూశారు. అంతలో దివానుగారు ఒక్క ఉదుటున పరుగెత్తుకుంటూ వచ్చి వసంతరాయుడుకు అడ్డంగా నిల్చున్నారు. "ప్రభూ! తొందరకూడదు." దివానుగారి కంఠం భయాందోళనలతో వణికింది. "కోట బయట ఒక్కసారి చూడండి. మన జమీ ప్రజలందరూ బయట చేరారు. వాళ్ళందరూ కాయకష్టం చేసుకుని బ్రతికేవారె, కాని వాళ్ళు చెమటోడ్చి పొలాలల్లో బంగారం పండించి మన కడుపులు, తెల్లవాళ్ళ ఖజానాలు నింపుతున్నారు. పండిన ఏడు మనం అడక్కుండానే శిస్తు కడ్తున్నారు. పంటలు పండనప్పుడు కూడా వాళ్ళని బాధలకు గురిచేసి సంతమాత్రాన ఎక్కడనుంచి తెచ్చి కడతారు. వసంతరాయుడు తాతగారి రోజులనుంచి కూడా ఎంతో నికార్సయిన మనుషులు. నమ్మదగినవారు. మానాభిమానంకలవారు...." దివానుగారుచెప్పటం ముగించి నుదుట పట్టిన చెమటను ఉత్తరీయంతో అద్దుకుంటూ ఉండగా, రాజాగారి వికటాట్టహాసానికి తలెత్తి చూశారు.

"మానాభిమానం!" అంటూ మరోసారి గట్టిగా నవ్వారు రాజాగారు. "మానమే ప్రాణంగాభావించే వారయితే రాయుడుగారు కాని దేశం నుంచి దిక్కులేని ఒకామెను తీసుకువచ్చి తాళి కటి ఇంట్లో పెట్టుకుంటారా!"

అసలు విషయం దాటించి వ్యక్తిగత విషయాల్లోకి రాజాగారు చొప్పించుకుపోవటం దివానుగారికి బాధ అనిపించింది. పైకి ఏమీ అనలేకపోయారు. తన వ్యక్తిత్వంమీదే దెబ్బకొట్టబోయిన రాజావారిని తీక్షణంగా చూశాడు వసంతరాయుడు. అతను కోపోద్రేకంతో మాట్లాడలేకపోయాడు చివరకు గొంతు పెగుల్చుకొని అన్నాడు "దిక్కులేని ఆమె

## గొప్పవారూ, పెద్దవాళ్లూ

ప్లగ్గు పెట్టి బటన్ నొక్కి ఒకసారి చూశాను టేబుల్ ఫేను వంక
ఫేను రేకులు ఆ క్షణమే మాయమై
ఒక గుండ్రని
నీలపు
అందమైన
గాజుపలకలాటి
ఆకారాన్ని రప్పించేయి
ఈ ఆకారం కనబడని రేకులు కల్పించిన భ్రాంతి.
వాటి వేగం మాత్రమే నిజమైనది
సంస్కారవంతుల జీవితాల్లోనూ ఏదో ఒక వేగం ఉంటుంది
ఎప్పుడోగాని ప్రజలకి కనబడదది
వాళ్ళనించి వొచ్చే మలయమారుతాన్ని మట్టుకే అనుభవించ
గలుగుతారు ప్రజలు
పోతే పెద్దపెద్ద వాళ్ళ స్వోత్కర్షా, స్వాభిమానం అంతా
ఎప్పుడూ తిరుగుతూ వుండే
ఆ ఫేను రేకులు కల్పించిన
అబద్ధపు గాజుచక్రం లాటిదే కాదా?

—'వ్యాస కవి'

కాబట్టే తీసుకువచ్చి తాళికట్టాను. మా యిద్దరి యిష్టప్రకారమే అంతా సవ్యంగా జరిగింది." అతను కొంచెం ఆగి విసురుగా అన్నాడు. "అయినా బయటివారు మా కుటుంబ వ్యవహారాల గురించి అవహేళనగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నాను" అంటూ వసంతరాయుడు వెనక్కి తిరిగి చరచర బయటకు నడిచాడు.

అదే సమయంలో దివానుగారు రాజావారిని తెరల చాటునుంచి ఆంతరంగిక గదిలోకి తీసుకుపోయి రాజావారిని శాంత పర్చారు. బయట జనసమూహం సాయుధులై వున్నారని విన్న రాజావారు క్రమేణా కోపోద్రేకాలు తమాయించుకుని. పరిష్కార మార్గమేదో దివానుగారిని చూడమని చెప్పి. ప్రాసాదం లోపలి గదుల్లోకి వెళ్ళిపోయారు.

దర్బారు ప్రక్కనే వున్న అతిథి గృహంలో కూర్చుని దివానుగారి రాక కోసం ఎదురుచూస్తున్న వసంతరాయుడుకు పన్నుకర్ర శబ్దం వినిపించింది. "దివానుగారు వస్తున్నట్లున్నారు" అనుకుంటూ ఎదురు చూశాడు. దివానుగారు వస్తున్నారు. ఎన్నో సంవత్సరాల తరబడి. ఆ జమీలో దివాను పదవి చేస్తూ, అనుభవాలతో ఆయన తల బొప్పి కట్టింది. వసంతరాయుడు లేచి నిలబడ్డాడు. దివానుగారు, రాజావారితో నెరపినదంతా వివరించి. రైతులెంత కట్టగలరో అంతే శిస్తు కట్టవలసినదని చెప్పి. వసంతరాయుడ్ని కోట బయటవరకు సాగనంపారు. రాయుడ్ని చూసిన ప్రజా సమూహంలో జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. విజయోత్సాహంతో ప్రజలందరూ కదలి వెళ్ళారు.

* * *

అది 1833 వ సంవత్సరం. మండు వేసవి ప్రారంభమయి నెలలు గడిచిపోతున్నాయి. ఆకాశం నిర్మలంగా వుంటున్నది. ఒక్క మబ్బు తునక కూడా కన్పించటంలేదు. రోళ్ళు పగిలే ఎండలు. నిప్పులు చెరిగే ఎండలు. క్షణ క్షణానికి నాలుక పిడచ కట్టుకుపోతున్నది. ఋతువులు క్రమం తప్పినట్లున్నాయి. ఎన్నో నిలువుల లోతైన నూతుల్లో నీరుకూడా ఆవిరై పోతున్నది. బుడమేరు ఎప్పుడో నెరకొట్టింది. వరుణ దేవుణ్ణి ప్రార్థిస్తూ ఎన్నో జాతర్లు జరుగుతున్నాయి. బ్రాహ్మణులు యజ్ఞ క్రతువులు జరిపించుతున్నారు. బలులు ఇస్తున్నారు. ఫలితం శూన్యం. వర్షం చినుకు చూసి ఎన్నో ఏళ్ళు గడిచినట్లయింది.

మానవజాతి మనుగడకే ముప్పు వచ్చిందేమోనని తల్లడిల్లిపోతున్నారు ప్రజలు. దినాలు గడిచినకొద్దీ భయాందోళనలతో దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనలేక పోతున్నారు. గుంపులు గుంపులుగా చేరి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని కాలం గడుపుతున్నారు. బ్రతుకు తెరువుకోసం పొట్ట చేతితో పట్టుకుని వలస ప్రారంభించారు.

కాలినడకన, ఎడ్లబళ్ళ మీద బారులుతీరి ఎక్కడెక్కడికో ప్రజా సమూహం కదిలిపోతున్నది. ప్రతి ఏడూ ఈ రోజుల్లో పచ్చని పైరుతో సస్యశ్యామలంగా ఉండే భూమంతా బీటలువారిపోయింది. ఆ నెరల్లోంచి సెగ బయటకు కొడ్తున్నది. రైతులు పశువుల్ని వదిలివేశారు. వాటిలో ముసలివి- లేగలు ఎండలకు తట్టుకోలేక. సేద దీర్చుకునేందుకు నీటిచుక్క లేక ఎక్కడ పడితే అక్కడపడి చచ్చిపోతున్నాయి. కొన వూపిరితోవున్న కొన్ని మందలోనివి వాటి కాళ్ళు నెరల్లో పడి బయటకు లాగ శక్తిలేక మృత్యువుతో పెనుగులాడుతున్నాయి. ఊరకుక్కలు వాటిమీదపడి చీరుకుని తింటున్నాయి. ఎండిన మోళ్ళమీద అసంఖ్యాకంగా వాలే రాబందుల రెక్కల చప్పుడుతో ఆ పరగణా అంతా భయానకంగా తయారయింది. ఎవరికివారు గుప్పెడు మెతుకులకోసం, గుక్కెడు నీళ్ళకోసం సత్తువ వున్నంతవరకు పరుగులు తీస్తున్నారు. వృద్ధుల్ని, పిల్లల్ని వదిలివేసి. నడవలేక కుప్పలా కూలిపోయే వృద్ధుల్ని చూసి పిల్లలూ ఏడుస్తున్నారు. ఆకలి మంటలకు తట్టుకోలేక ఒకరొకరు చంపుకుంటూ, దొక్కలు పీక్కు తింటున్నారనే పుకార్లు బయల్దేరి ప్రజల్ని మరింత భయభ్రాంతుల్ని చేశాయి. దారులు తీరిపోయే జన సమూహం మీద ఉన్నట్టుండి దారిదోపిడీగాళ్ళు స్వైర విహారం చేస్తున్నారు.

ఊరు విడిచిపోతున్న వాళ్ళకు ఏదో కొంత డబ్బు చేతిలో పడవేసి. వాళ్ళ భూముల్ని స్వాధీనపర్చుకుంటున్నాడు గంగినీడు జమీందారు కోటలో పాగా వేశాడు. తరచు ఆయనకు పరగణా పరిస్థితులు ఎరుకపరుస్తున్నాడు. వసంతరాయుడు చేస్తున్న పాపకార్యాలవల్లే వర్షాలు వెనకట్టిపోయాయని ప్రచారం చేయించుకున్నాడు. రాజావారికి కొంతధనం అప్పుగా సమర్పించుకుని. ఆయన వద్ద ప్రాపకం సంపాదించుకున్నాడు.

భయంకరమైన ఆ దొక్కల కరువులో

పరసావానికుంట కూడా ఎండిపోయింది. అన్నపూర్ణవంటి ఆంధ్రదేశమంతా కరువు, కాటకాలతో నిండిపోయిందని మదరాసు పటణంలో ఉన్న తెల్లదొరగారు మిక్కిలి వ్యాకులత చెందారు. శాశ్వత ప్రాతిపదిక మీద కరువుల నివారణోపాయాన్ని కను గొనేందుకు, అధికారులతో తీవ్రంగా చర్చించి. 'కృష్ణానది కడ్డంగా ఆనకట్ట నిర్మించాలనే అభిప్రాయానికి వచ్చారు

కొద్దిదినాల్లోనే తెల్లదొరల పటాలం దిగింది బెజవాడలో. ఒక్కరోజులో ఎన్నో గుడారాలు లేచాయి. కృష్ణకవతల, ఇవతల ఒడ్డున మారదూర ప్రాంతాలకు ప్రజలు వలసపోవటంచేత. ఆనకట్ట దగ్గిర పని చేయటానికి కూలీలు దొరకటంలేదు. వలసలు పోవలదని చుట్టుపట్ల పరగణాల్లో చాటింపువేయించారు. తూర్పు 'విజయ నగరం' ప్రాంతందాకా ఆ వార్త వెళ్ళింది. 'నగరం' ప్రాంతం నుంచి కొన్నివందల మంది కూలీ జనం వచ్చిపడ్డారు బెజవాడ ఆనకట్ట పనులు నెమ్మది నెమ్మదిగా సాగుతున్నాయి రెండు కొండల మధ్య ఇరుకయిన ప్రదేశం నుంచి కృష్ణవేణి పారుతూ వుంటుంది. ముందు రెండు కొండల్ని తొలిచి మార్గం సుగమం చేసే కార్యక్రమంమీద లగ్నమై వున్నారు. తర్వాత ఆనకట్ట నిర్మాణం అదే ప్రదేశంలో చేయాలని కాటన్ దొర గారి సంకల్పం.

మూడు సంవత్సరాలపాటు సాగిన డొక్కల కరువు ఆంధ్ర దేశాన్ని తుడుచు పెట్టుకు పోయింది. నూటికి ఏబది మంది జనులు ఆకలి బాధకు తాళలేక చచ్చి పోయారు. పశు సంపద నామ రూపాలు లేకుండా పోయింది. భాగ్యవంతులు, బీద వారు అనే విచక్షణ లేకుండా అందర్నీ ఏకం చేసిపోయింది. మిగిలిన కొద్దిపాటి జనులు ఏ విధంగా బ్రతికి బయటపడ్డారో వారికే తెలియాలి!

మూడు సంవత్సరాల కాలం తరవాత నాలుగో సంవత్సరం కొంచెం ఆశాజన కంగానే మొదలైంది. తొలకరి చినుకులు చూసిన ప్రజలు తలెత్తి ఆకాశాన్ని మొక్కారు. ఇన్ని సంవత్సరాలనుంచీ కరడు గట్టిన వారి హృదయాలు. నీటికి కరిగే మట్టిగడలాగా కరిగిపోయాయి. దేవుడు ఇప్పటికి కరుణించాడని ఏడ్చారు. నవ్వారు. చిందులు ద్రొక్కారు. మొక్కు బళ్ళు తీర్చారు.

ఉన్నట్టుండి ఒక్కరాత్రిలో మూడు సంవత్సరాలకు సరిపడిన వర్షం కురిసింది. వాగులు పొంగాయి. బుడమేరు ఉధృతంగా పచ్చిపడింది. చెరువులు నిండాయి. నూతులు నిండాయి. పరసావానికుంట నిండుగా నీరు పడింది. భూదేవత దప్పిక తీరింది. బీటలు వారి ఉన్న పొలాల్లో నీరు నిల్చింది. వర్షానికి తడిసిన భూమి నుంచి వచ్చే వాసన కొన్ని రోజుల వరకు వుంది.

ఎక్కడెక్కడో పోయి తల దాచుకున్న ప్రజలు ఒక్కొక్కరే తమ తమ స్వగ్రామాలు చేరుతున్నారు. కొలది దినాల్లోనే రైతు మళ్ళా నాగలి పట్టి గొర్రు గీశాడు. ఇళ్ళు నిర్మించుకోవటంలోనూ. కుశల ప్రశ్నలడు క్కోవటంతోనే పొద్దుపోతోంది చాలా మందికి.


వసంతరాయుడుమీద కూడా కరువు ప్రభావం బాగాపడింది. ఈ మూడుసంవత్స రాల్లో బాగా చితికిపోయాడు. ఆర్థికంగా, మానసికంగా ఎన్నో అవస్థలు పడవలసి వచ్చింది. ఎన్నో సంవత్సరాలనుంచీ తనను నమ్ముకున్న సేవకుల్ని. బంధు మిత్రుల్ని కాదనలేడు. అతని ఆర్థిక పరి స్థితులకు వెన్నెముకలాంటి పశు జాతంతా మట్టిలో కలిసిపోయింది. ఛిన్నాభిన్నమైన తన ఆర్థిక పరిస్థితులు చక్క దిద్దుకో గల గటం 'తన తరంలో సాధ్యమేనా' అనే మానసిక వ్యధతో క్రుంగిపోతున్నాడు. దీనికితోడు తను పునర్వివాహం చేసు కున్నది మొదలు కరువులు, కాటకాలు మొదలైనాయనే పుకార్లు తను వినలే కున్నాడు. తనతో ముందు ఆదరాభి మానంతో ఉన్నవారుకూడా తననుతప్పించు కుని తిరుగుతున్నారు. తన మూలంగానే ఇదంతా జరిగిందేమోనని రమాయమ్మ చింతతో దినాలు గడుపుతున్నది. బయ టకు ఆమె ఏమీ పొక్కకపోయినా, అను క్షణం ఆ విషయం గురించే ఆలోచిస్తూ.


## సంధ్య

ఊరే ద.

ప్రక్కనే ఏరు
ఏటి ప్రక్క నీడల్ని
నీటిలో శీర్షాసనం వేయించి
వ్రేళ్ళ కాళ్ళని నదిలో నగ్నంగా
బారజాచి
తపస్సులో మునిగిపోయిన చెట్లు
ఆనందంతో చేతులాడించే
జెల్ బాటం తాటిచెట్టు
చచ్చిన ఆవును ఎవరో
మోసుకుపోతున్నారు.
దాని తోక
నేలమీద ఎలిజీ రాస్తూంది.
ఏటిపై నీలం రంగు
పెయింటు వేస్తున్న ఆకాశం
మతిభ్రమించిన శిల్పిలా
మేఘాల శిల్పాలను చెక్కుతూన్న గాలి
స్మశానంలో పద్మాసనం వేసి
దీర్ఘంగా ధ్యానిస్తున్న సమాధులు.
వెలుగు చీకట్ల పట్టీలు వేస్తూ
ఎర్ర లంగోటా చుట్టుకొని
కాలం వేసిన శీర్షాసనం
ఈ సంధ్య!

— ఖాదర్‌బాబు






ఆవేదనల్ని గుండెల్లో దాచుకుని ఉంది.

గంగినీడు ప్రజల మనసు సులువుగా విరిచివేశాడు. ఎటుదిరిగీ, కరువులకు కాటకాలకూ ఎదురు నిల్చి మీసం మెలిపేసింది గంగినీడు ఒక్కడే! కరువు రోజుల్లో అతను చాల బాగుపడ్డాడు. తన కున్న భూమి విస్తీర్ణం ఎన్నో రెట్లు పెంచుకున్నాడు. జమీందారుల దగ్గర పలుకుబడి సంపాదించాడు. "అన్న మో రామచంద్రా!" అంటూ ప్రజలు అలమటించిన రోజుల్లో, పల్లకీని ముత్యాలతో అలంకరించుకుని, బోయీలు మోస్తుండగా జమీందారీల దగ్గరకు బంగారపు పొన్నుకర్ర తిప్పుకుంటూ వెళ్ళేవాడు. తన సత్తువ ముందు వసంతరాయుడెంత అని స్ఫురించే విధంగా మాట్లాడేవాడు. తను పరగణాకు పెత్తందారు కాబోతున్నానని ప్రజల్లో పుకార్లు పుట్టించాడు. ఇవన్నీ విన్న వసంతరాయుడు స్తబ్ధుగా ఉండిపోయాడు. పెత్తందారు పదవినుంచి అతనికి తప్పుకోవాలనిపుంది. తన నెత్తిమీద కొండంత భారం తొలగిపోతుందని వున్నాడు. తను నిలదొక్కుకోవాలన్నా, కొన్ని సంవత్సరాలపాటు శ్రమించవలసివుంది ఎన్నో అవాంతర పరిస్థితుల్లో తాతగారిలాగా తన అండ నిల్చిన దివానుగారు కూడా తనువు చాలించారు.

* * *

పొలం పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆకుమళ్ళు పోయటం, దుక్కులవటం జరిగిపోతున్నాయి. నీటి కరువు తీరిపోయింది. ఆకుమళ్ళు ఏపుగా పెరుగుతున్నాయి ఇన్ని సంవత్సరాలనుంచీ ఎండిన నేలని పంటలు బాగా పండుతాయని. రైతుల్లో కొత్త ఆశ చిగురించి వుత్సాహంతో పనులు చేసుకుపోతున్నారు.

వూళ్ళలో నాట్లు మొదలైనాయి. నరసనాయుడు అందించిన ఆర్థిక సహాయంతో వసంతరాయుడు పొలాల్లో ఒక్కసారి ముదురు వూడ్పులు మొదలైనాయి. పని పాటల్లో మునిగి, ఆ విషయాల గురించే ముచ్చటించుకుంటున్నారు వసంతరాయుడు నరసరాయుడు ఒకరోజు అంతలో వసంత రాయుడు అనుచరుడొకడు ఒక వార్త మోసుకువచ్చాడు. గంగినీడు పరగణా పెత్తందారుగా రేపు రాబోతున్నాడని. ఆయన వెంట బందరులోని తెల్లదొర కూడ వస్తున్నట్లు. ఇంకా ఆ దొర పరగణా అంతా పర్యటించబోతున్నట్లు చెప్పాడు.

మర్నాడు గ్రామమంతా కోలాహలంగా ఉంది. వూరంతా అందంగా అలంకరించారు గంగినీడు పక్షంవారు. ఇరు పక్షాల వారి మధ్య వాతావరణం ఉద్రిక్తంగావుంది. వూరి పొలిమేరలవరకు, గంగినీడు బృందం చేరుకున్నదని ప్రజలు తండోపతండాలుగా బయలుదేరి వెళ్ళారు.

బందరు నుంచి తెల్లదొరగారు వస్తుండటం మూలాన, వసంతరాయుడుకు బయలుదేరక తప్పిందికాదు. రమాయమ్మ అందించిన ఉత్తరీయం భుజాన వేసుకుని పోబోతున్న వాడల్లా చటుక్కున ఆగి వెనక్కి తిరిగి చూశాడు. ఇరువురు చూపులు కలుసుకున్నాయి. ఆమె కన్నుల్లో నీరు నిల్చి ఉంది. రమాయమ్మ మౌనంగా వెనక్కి తిరిగి వెళ్ళిపోబోతూ, వసంతరాయుడు నెమ్మదిగా పిల్చినట్లనిపించి ఆగిపోయింది. అతను దగ్గరగా వచ్చి ఆమెను తన అక్కున జేర్చుకుని తల నిమిరాడు. ఆమె మనస్సు ఎందుచేతో కీడు శంకిస్తూ ఉంది.

"వెళ్తున్నారా!" భయాందోళనా పూరితమైన గొంతును దాచలేకపోయింది.

వసంతరాయుడు కాసేపు మౌనంగా ఉన్నాడు. రాత్రంతా ఆమె పడిన బాధ జ్ఞప్తికి వచ్చింది. ఈ జరిగే అనర్థాలకు తనే కారణమని కుళ్ళి-కుళ్ళి ఏడ్చింది. తనెంత ఓదార్చినా లాభం లేకపోయింది.

ఆమె చుబుకం పైకెత్తి నుదుటమీద ముద్దెట్టుకున్నాడు.

"తప్పదు!" ఆమె కళ్ళలో చమర్చే నీటిని తన వేలితో తుడిచాడు.

"వెళ్ళి వస్తాను రమా! నువ్వేమీ కంగారు పడకు, నాకేమీ జరగదు" అంటూ పోబోతున్న వసంత రాయుడు తక్కున నిల్చిపోయాడు. రమాయమ్మ అతని పాదాల మీద వాలిపోయింది. ఆమె కన్నుల నుంచి స్రవించిన కన్నీటితో అతని పాదాలు తడిశాయి. ఆమెను లేవనెత్తి, భారమయిన హృదయంతో ముందుకు అడుగు వేశాడు. ఆమె ముఖానికి చెంగు కప్పుకుని ప్రాసాదంలోని తన గదిలోనికి గబగబా వెళ్ళిపోయింది.

గుర్రం అదిలించి, నరసనాయుడు, ఇంకా కొంత మంది బంధు మిత్రులు తోడు రాగా వసంతరాయుడు, తెల్లదొర ప్రభృతులకు ఎదురు వెళ్ళాడు. అప్పటికే వాళ్ళు గ్రామంలో ప్రవేశించారు. శివాలయం ముందుకు వచ్చేసరికి ఇరుపక్షాల వారు కలుసుకున్నారు. ఇరుపక్షాల గుంపులతోనేగాక, పరగణాలోని ఇతర గ్రామాల్నించి తరలి వచ్చిన ప్రజా సమూ

హంతో. ఆ గ్రామం నిండిపోయింది. వసంతరాయుణ్ణి చూడగానే, గంగినీడుతో వచ్చిన ప్రజాసమూహంలో కలవరం బయలుదేరింది. వెంటనే గంగినీడు తను కూర్చుని ఉన్న పల్లకీ బయటకు తన బంగారపు పొన్ను కర్ర చాచి రెండు సార్లు కొట్టారు. పల్లకీ మోస్తున్న బోయీలు పల్లకీని దించారు. గంగినీడు పల్లకీలోనుంచి క్రిందకు దిగాడు. వెనక వస్తున్న తెల్లదొర పల్లకీ, ఆయన పరివారం, ఇంకా వెనకనుంచి వచ్చే ప్రజాసమూహం ఎక్కడికక్కడే ఆగిపోయాయి.


గంగినీడు గొంతు పెగుల్చుకుని ఆవేశంతో అక్కడ చేరిన ప్రజలనుద్దేశించి. "ఇవాళ మనందరకు చాల శుభదినం. బందరునుంచి దొరవారు వేంచేశారు. ఇన్ని సంవత్సరాలనుంచీ కరువు కాటకాలతో సర్వస్వాన్ని పోగొట్టుకుని దారిద్ర్యంతో కొట్టుమిట్టాడుతున్న మీకు ఒక శుభవార్త తెచ్చాను...." అంటూ కొంచెం ఆగి అందర్నీ తేరిపార జూచాడు. "నేను పరగణా పెత్తందారుగా వచ్చాను. రాజావారి అండదండలతో, దొరవారి సహకారంతో మీకు జరిగిన కష్టనష్టాలు త్వరలోనే తొలగించడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను."

అక్కడ జేరిన జనసమూహంలో కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

"దొరవా , పరగణా అంతా తిరిగి ప్రజల ఆర్థిక పరిస్థితులు స్వయంగా మదింపు వేసుకోబోతున్నారు. మదరాసు పట్టణం నుంచి విచ్చేసిన ఇంకా అనేకమంది దొరలు, బెజవాడ దగ్గర కృష్ణానదికడ్డంగా కట్టబోయే ఆనకట్ట విషయాలు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించారు."

జనంలో మరోసారి కరతాళ ధ్వనులు. గుర్రందిగి. ఆ జనసమూహంలో దారి చేసుకుంటూ తెల్లదొర పల్లకీ వద్దకు పోవటానికి ప్రయత్నిస్తున్న వసంత రాయుడు ప్రభృతుల్ని గంగినీడు చూశాడు. అతనికి మరింత ఆవేశం ముంచుకు వచ్చింది. ఎప్పటినుంచో దాచుకున్న విషం వెళ్ళగక్కాడు.

"పదవి చేతిలో ఉండగానే ప్రజల కష్టసుఖాలు మర్చిపోయేవాడిని కాదు నేను.



ధర్మాన్ని నాలుగు పాదాలమీద నడిపించినప్పుడే, ఈతిబాధల్ని దూరంగా తరమగలం. ఇప్పుడొచ్చిన కరువులు, కాటకాలు మనముందు తరంవాళ్ళుకూడ ఎరుగరు. కనీ వినీ ఎరగనటువంటి దారిద్ర్యంతో బ్రతికి బయటపడ్డారు. ఇక్కడ చేరినవాళ్ళు తమ తల్లిదండ్రులనో, భార్యాబిడ్డల్నో పోగొట్టుకున్నారు. ఇంకా మీకు తగిలిన గాయాలు మానలేదు. కాని మీకు తగిలిన ఈ గాయాలకు కర్తలెవరో తెలుసుకోడం మీ కర్తవ్యం."

అతను వుద్వేగంతో చెప్పుకుపోతున్నాడు.

"డొక్కల కరువు రాకముందు ఏమి విడ్డూరాలు జరిగాయో ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకోవలసిన అవుసరం వుంది. వెధవముండ వివాహం జరగటం అంతకుముందు ఎవరయినా, ఎప్పుడైనా విన్నారా! బ్రహ్మంగారు చెప్పినట్టే జరుగుతున్నదంతా! కలికాలం దాపురించింది! మన పూర్వీకులచేత ఇన్ని తరాలనుంచీ ఆచరణలో పెట్టుకుంటూ వచ్చిన ధర్మ మార్గాన్ని ఒక వ్యక్తి పెడత్రోవ పట్టించాడు. అందుచేతే ఈ కరువులు, దారిద్ర్యం మనచుట్టూ చేరి కాట్లకుక్కల్లాగ చీరుకు తింటున్నాయి...."

ఇంతలో జనంమధ్య కరతాళ ధ్వనులు మిన్నుముట్టటం, తర్వాత ఒకళ్ళమీద ఒకళ్ళు పడి కర్రలతో కొట్టుకోవటం మొదలైంది. కర్రల టక, టక శబ్దాలతో, బడితె. బల్లాం పోట్లవలన వచ్చే హాహాకారాలతో ఆ ప్రదేశం అంతా యుద్ధభూమిలా తయారయింది. రక్తం గుడి గో లనిండా చిమ్మింది. రణరంగంగా మారిన ఆ ప్రదేశం, తలలు పగిలి, కళ్ళు పోయి, కాళ్ళు విరిగి, శరీరంనిండా తూట్లతో కొన ూపిరితో పడి వున్న వాళ్ళతో భీభత్సంగా ఉంది. క్షణాలమీద జరిగిన ఈ హఠాత్పరిణామానికి తెల్లదొర తన పరివారంతో వెనక్కి మళ్ళాడు. ఇంతలో ఎవరో వసంతరాయుడు తలపాగాను లాగిపారేశాడు. అది చూసిన నరసనాయుడు ఒక్క అంగలో అక్కడకు చేరుకొని వాడిని పట్టుకుని తన బలమైన చేతులతో వాడి మెడ వంచి మొలలో వున్న పచ్చల పిడి బాకు తీసి కుత్తుక తప్పించాడు. ఈ సంఘటనతో గంగినీడు చప్పున పల్లకీ ఎక్కి. హడావిడిగా ప్రక్కమార్గం గుండా తన ఇంటికి పోనిచ్చాడు.

ప్రక్కమార్గం గుండా పోతున్న గంగినీణ్ని చూచిన వసంతరాయుడు. "వాడి కుత్తుక నేను తప్పించాలి!" అనుకుంటూ తన కోటవైపు కత్తికోసం పరుగుతీశాడు.

కోట ద్వారంగుండా ప్రాసాదం వైపు పరుగెత్తుతున్నవసంతరాయుడుకు, ఎదురుగా భోరుమని ఏడుస్తూ వచ్చిన కోటప్ప అతని కాళ్ళ కడ్డంగా పడిపోయాడు.

రౌద్రమూర్తియై వున్న వసంతరాయుడు హుంకరించి, అతన్ని ప్రక్కకు బలంగా నెట్టివేసి పోబోయేంతలో క్రింద పడిపోయిన కోటప్ప. "దొరా, అమ్మగారు పోయారండి!" అంటూ ఏడుస్తూ చెప్పాడు నిశ్చేష్టుడై నిలబడి పోయిన వసంతరాయుడుకు ఏమి పాలుపోలేదు. ఒక్కసారి గుండెలనిండా నొప్పి ఆవహించింది.

"రావమ్మగారు పరసావానికుంటలో దూకారండి. చాకలోళ్ళు చూచి బయటకు తీశారు. అప్పటికే అమ్మగారు చచ్చిపోయారు." అంటూ చెప్పటం ముగించి, కోటప్పకళ్లు తుడుచుకున్నాడు. గుండెను గట్టిగా అదుముకుంటూ కోటవెనుకనున్న ద్వారంగుండా పరసావాని కుంటవేపు పరుగుతీశాడు వసంతరాయుడు.